తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రచ్చం నారరాజు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
29 మార్చి 2025
సంపుటి : 274
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## మయన్మార్,థాయిలాండ్ లో
# భూకంపం



- భూకంపం తాకిడికి 167 మంది దుర్మరణం
- 300కు పైగా గాయపడ్డారని సమాచారం
- రిక్టర్ స్కేలుపై 7.7, 6.4 తీవ్రతతో నిమిషాల వ్యవధిలోనే రెండు బలమైన ప్రకంపనాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు

**న్యూఢిల్లీ తరంగాలు**

మయన్మార్, థాయిలాండ్ దేశాలు శుక్రవారం భారీ భూకంపం తాకిడికి విలవిలలాడాయి. రిక్టర్ స్కేల్‌పై భూకంపం తీవ్రత 7.7గా నమోదైంది. భూకంపం ధాటికి మయన్మార్‌లో 167 మంది మరణించారని, 300 మందికిపైగా గాయపడ్డారని తెలుస్తోంది. అయితే సహాయక చర్యల్లో భాగంగా శిథిలాలను తొలగిస్తున్నారు. దీంతో మరికొందరు వాటికింద ఉండే అనుమానం ఉందని భావిస్తున్నారు. భారీ భవనాలు నేలమట్టం కాగా, శిథిలాల కింద వందలాది మంది చిక్కుకున్నట్లు వార్తా కథనాలు వెలువడతున్నాయి. జనం వీధుల్లో, రోడ్లపైనే బిక్కుబిక్కుమంటూ గడుపున్నారు. థాయిలాండ్

-మిగతా 2 లో



## కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల్లో అశాంతి

- అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్
- పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి
- ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, తరంగాలు**

కాంగ్రెస్ పాలనలో ప్రజలు అశాంతిగా ఉన్నారని, ఈ పాలన ఎప్పుడు ఆగిపోతుందోనని ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. శాసనమండలిలో ఇవాళ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు. అప్పులపై కాంగ్రెస్ నేతల తప్పులు బయటపడ్డాయని అన్నారు.

-మిగతా 2 లో



## సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకం అవివేకం

- ఇది ప్రకృతి విధ్వంసకర చర్య మాత్రమే
- ట్వీట్టర్ వేదికగా కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకపూరిత నిర్ణయం వల్ల హైదరాబాద్ నగరం ఒక పెద్ద హరిత ప్రాంతాన్ని కోల్పోనుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శిస్తూ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్య చేశారు. కంచే-గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించడం

-మిగతా 2 లో



## కేంద్ర ఉద్యోగులకు డీఏ 2 శాతం పెంపు

పెంపునకు క్యాబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ**

కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం), పింఛన్‌దారులకు డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్)ను 2 శాతం పెంపునకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో జనవరి 1 నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) రేటు 53 శాతం నుంచి 55 శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో ప్రభుత్వ ఖజానాపై ప్రతి సంవత్సరం రూ. 6,614.04 కోట్ల మేరకు భారం పడుతుంది.

-మిగతా 2 లో

# భావస్వేచ్ఛను గౌరవించాల్సిందే

- అభిప్రాయాల వ్యక్తీకరణ ప్రజాస్వామిక హక్కు ఎందరు వ్యతిరేకించినా.. దాన్ని గౌరవించాల్సిందే
- నచ్చని అభిప్రాయాలను ప్రతివాదనలతో ఎదుర్కోవాలి అంతేగానీ.. అణచివేతతో ఎదుర్కోవడం సబబు కాదు
- ప్రాథమిక హక్కులను రక్షించడం కోర్టులు, పోలీసుల విధి భావ ప్రకటన స్వేచ్ఛపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, తరంగాలు**

కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్రవారం కొట్టివేసింది. వాక్‌స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో

-మిగతా 2 లో



## మళ్లీ పెరగనున్న మెట్రో చార్జీలు

కేంద్రం అనుమతి కోరేందుకు ప్రయత్నాలు

**హైదరాబాద్, తరంగాలు**

మెట్రోకు ఈ మధ్యకాలంలో నష్టాలు వస్తుండటంతో హైదరాబాద్ మెట్రో రైలు టికెట్ రేట్లు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు ఎల్‌అండ్‌టీ, హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్‌ఎంఆర్) సంస్థ అధికారులు ప్రయత్నిస్తున్నారు.

-మిగతా 2 లో

# ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏఐ సిటీ..



- 200 ఎకరాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఏఐ సిటీ..
- మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

**హైదరాబాద్, తరంగాలు**

200 ఎకరాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఏఐ సిటీని నిర్మిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఉగాది తర్వాత మహేశ్వరంలో ఏఐ సిటీ నిర్మాణానికి భూమిపూజ చేసేందుకు ఏర్పాట్లుచేస్తున్నట్టు తెలిపారు. హైటెక్ సిటీలోని ఐటీసీ కోహినూర్‌లో శుక్రవారం క్లియర్ టెల్లిజెన్స్ ఇండియా డెలివరీ అండ్ ఆపరేషన్స్ సెంటర్‌ను మంత్రి ప్రారంభించి మాట్లాడారు.భావితరాల అవసరాలకు అనుగుణంగా ఫ్యూచర్ సిటీని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు చెప్పారు. ఇప్పటికే సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలను ప్రారంభించామని, త్వరలోనే క్వాంటం కంప్యూటింగ్‌లోనూ ఏర్పాటుచేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు



## అర్హులందరికీ రేషన్ కార్డులు.. సన్నబియ్యం

- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి

**నల్లగొండ,తరంగాలు**

అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్నబియ్యం ఇస్తామన్న వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆ దిశగా అడుగులు వేశామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఈ క్రమంలో ఉగాది రోజున పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రానుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో సన్నబియ్యం

-మిగతా 2 లో



## మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన

వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్

**న్యూఢిల్లీ, తరంగాలు**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారులాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది.

-మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# మయన్మార్,థాయిలాండ్ లో భూకంపం

(మొదటి తరువాయి)

రాజధాని బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న ఒక ఎత్తైన భవనం కుప్పకూలినప్పుడు కనీసం ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందగా, 90 మంది శిథిలాల కింద చిక్కుకున్నట్లు ఆ దేశ ప్రభుత్వం ప్రకటించింది. సహాయక సిబ్బంది ఇప్పటి వరకు ఏడుగురిని కాపాడారు. మయన్మార్‌లోనే నిమిషాల వ్యవధిలో ఆరు భూకంపాలు సంభవించాయి. ఈ భూకంపం ప్రభావంతో భారత్, చైనా, వియత్నాం, బంగ్లాదేశ్‌లలో కూడా భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అయితే ఆయా దేశాల్లో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4వరకు పరిమితం కావడంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. మయన్మార్ రాజధాని నేపిడా, మాండలే సహా ఆరు ప్రాంతాలు, రాష్ట్రాల్లో ఎమర్జన్సీ ప్రకటించారు. భూప్రకంపల ప్రభావంతో రెండవ పెద్ద నగరం మాండలేలో ఐకానిక్ వంతెన కుప్ప కూలిపోయింది. నగరంలో భూప్రకంపన తీవ్రత 6.4గా నమోదైంది. దేశంలో పలు చోట్ల ఎత్తైన ప్రార్థనా మందిరాలు, గోపురాలు కూలిపోయాయి. భూకంపం నేపథ్యంలో మయన్మార్ సైనిక ప్రభుత్వం అంతర్జాతీయ సాయం కోరింది. మానవతా దృక్పథంతో సాయం అందజేయాలని ప్రపంచ దేశాలకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. భూకంపం ప్రధాన కేంద్రం వాయవ్య నగరం సగాయింగ్‌లో 10 నుంచి 30 కిమీ లోతులో ఉన్నట్లు– యుఎస్‌జిఎస్ తెలియజేసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం భూకంపం వల్ల గణనీయ స్థాయిలో నష్టం సంభవించిందని రెడ్ క్రాస్ తెలియజేసింది. 'మానవతావాద సాయం అవసరాలపై సమాచారం ఇంకా సమీకరిస్తున్నాం' అని సంస్థ తెలిపింది. బ్యాంకాక్‌లో కుప్పకూలిన భవనం ప్రదేశం నుంచి శిథిలాలు తన ట్రక్కును బలంగా తాకినప్పుడు ఒక నిర్మాణ కార్మికుడు దుర్మరణం చెందగా, శిథిలాల కింద మరొకరు నలిగిపోయినట్లు చెప్పాడు. మొత్తం ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు–, 90 మంది గల్లంతైనట్లు థాయిలాండ్ రక్షణ శాఖ మంత్రితెలిపారు. ప్రస్తుతం సాగుతున్న రక్షణ, సహాయ కార్యక్రమాల గురించి ఆయన ఇతర వివరాలు తెలియజేయలేదు. కానీ, కూలిపోయిన భవనం వెలుపల నుంచి ఇప్పటి వరకు ఏడుగురిని రక్షించినట్లు– సహాయక సిబ్బంది తెలిపారు. బ్యాంకాక్‌కు ప్రముఖ చతుచాక్ మార్కెట్ సమీపంలో భవనం కూలిపోయినప్పటి వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా, టాప్‌లో ఒక క్రేన్ ఉన్న బహుళ అంతస్తుల భవనం కుప్పకూలినప్పుడు దుమ్ము ధూళి వ్యాపించగా, జనం భయంతో కేకలు వేస్తూ పరుగులు తీయడం కనిపించింది. భూకంపం ధాటికి భవనాలు అటూ ఇటూ ఊగిపోవడంతో జనం రోడ్లపైకి పరుగులు పెట్టారు. భారీ భవంతులపైన ఉన్న స్విమ్మింగ్ పూల్స్ నుంచి జలధారలు కిందికి రావడం కనిపించింది. పలు చోట్ల శిథిలాల నుంచి రక్షించమని ఆర్తనాదాలు వినిపించాయి. బ్యాంకాక్‌లో ఇతర ప్రదేశాల్లో తమ భవనాల్లో నుంచి ఖాళీ చేయించిన ప్రజలను దూరంగా ఉండవలసిందని హెచ్చరించారు

# భావస్వేచ్ఛను గౌరవించాల్సిందే

(మొదటి తరువాయి)



ఉండాలని పేర్కొంది. ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహేతుకంగానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచివేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్, భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీసుల, ప్రభుత్వాల భాద్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవించాలని జస్టిస్ ఓకా పునరుద్ఘాటించారు. ఆరోగ్యకరమైన ,నాగరిక సమాజంలో వాక్ స్వాతంత్ర్యం అంతర్భాగమని, మెజారిటీ– వ్యక్తులు అభిమానిస్తున్నారనే కారణంతో ఒక వ్యక్తి అభిప్రాయాలను అణచివేయలేమని కోర్టు వ్యాఖ్యానించింది. పోలీసులు కూడా భిన్నాభిప్రాయాలను కాపాడాలని, అవి కూడా ప్రజాస్వామ్య విధుల్లో ఒక భాగమని కోర్టు పేర్కొంది. ఆలోచనా స్వేచ్ఛ లేకుండా భావప్రకటన లేకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 హామీ ఇచ్చిన గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం అసాధ్యం అని జస్టిస్ ఓకా పేర్కొన్నారు. పోలీసులు మరియు ప్రభుత్వం వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడటంలో విఫలమైతే కోర్టులు తప్పకుండా జోక్యం చేసుకోవాలని, పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాయకుండా చూసుకోవడం కోర్టుల విధి అని పేర్కొన్నారు. కులం మతం ఆధారంగా వివిధ వర్గాల ప్రజల మధ్య శతృత్వాన్ని పెంచుతున్నారని ఆరోపిస్తూ గుజరాత్ పోలీసులు ప్రతాప్‌గర్హిపై కేసు నమోదు చేశారు. మార్చి 3 విచారణ సమయంలో ఈ కవిత అహింసను సూచిస్తుందని మహాత్మాగాంధీ స్వయంగా అనుసరించిన మార్గమని మార్చి 3న జరిగిన విచారణలో జస్టిస్ ఓకా పేర్కొన్న సంగతి తెలిసిందే.

# మళ్లీ పెరగనున్న మెట్రో చార్జీలు

(మొదటి తరువాయి)

రోజుకు కోటిన్నర రూపాయల నష్టం వస్తోందని, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అంతర్జాతీయ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు ఇప్పటికీ వడ్డీలు చెల్లించలేకపోతున్నామని ఎల్‌అండ్‌టీ సంస్థ చెబుతోంది. అయితే ప్రయాణికులపై అదనపు భారం వేయొద్దనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ధరల పెంపునకు సుముఖంగా లేదని తెలుస్తోంది. నగరంలో మొదటిదశ ప్రాజెక్టును ఎల్‌అండ్‌టీ సంస్థ నిర్మించిన విషయం తెలిసిందే. ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యం (పీపీపీ)లో 2012లో రూ.14,132 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించి 2017 నవంబరులో పూర్తిచేశారు. మూడు కారిడార్ల పరిధిలో ప్రయాణించే వారి సంఖ్య రోజూ 5.10 లక్షలకు చేరింది. కరోనాకు ముందు రోజుకు రూ.80 లక్షలకు పైగా ఎల్ అండ్ టీ ఆదాయం సమకూర్చుకుంది. అయితే, 2020లో కరోనా లాక్‌డౌన్‌తో మెట్రో కుదేలైంది. 2022 నుంచి క్రమంగా కోలుకున్నా నష్టాల ఊబి నుంచి బయటపడలేదని చెబుతోంది. మెట్రో నిర్వహణలో రోజుకు సుమారు రూ.కోటిన్నర వరకు నష్టం వస్తున్నట్లు ఎల్ అండ్ టీ అధికారులు తరచూ చెబుతున్నారు. ఆశించినవిధంగా ప్రయాణికుల సంఖ్య రోజుకు 6 లక్షలకు పెరగకపోవడం, నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో నష్టాలు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు. టికెట్ రేట్ల సవరణ విషయంపై హెచ్‌ఎంఆర్ సంస్థ, అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం 2022 సెప్టెంబరులో కమిటీని నియమించింది. ఆ కమిటీ ప్రజాభిప్రాయాన్ని సేకరించి నివేదిక సమర్పించింది. అదే సమయంలో 2023 జనవరి నుంచి రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం రావడంతో టికెట్ చార్జీల విషయం మరుగునపడింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు హెచ్‌ఎంఆర్, ఎల్‌అండ్‌టీ అధికారులు ప్రయత్నిస్తున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మెట్రోకు మహిళా ప్రయాణికుల సంఖ్య బాగా తగ్గిందని, కనీసం టికెట్ చార్జీలు పెంచుకునే అవకాశం కల్పిస్తే కొంతైనా నష్టాలను పూడ్చుకుంటామని ఎల్‌అండ్‌టీ కోరుతోంది. అయితే మెట్రో రెండో దశ నిర్మాణంపై దృష్టి సారించిన సర్కారు ఇప్పుడు కేంద్రానికి ఈ విషయం తెలియజేస్తే... అసలు లక్ష్యం దెబ్బతినే అవకాశం ఉందని భావిస్తోంది. అంతేకాకుండా కాలుష్యరహితంగా నడిచే మెట్రో రైళ్లలో టికెట్ ధరలు అందుబాటులో ఉండాలని, పెంచితే ప్రయాణికుల సంఖ్య పడిపోతుందన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటోంది.

# మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన

(మొదటి తరువాయి)



అనంతరం మోడీ ఏప్రిల్ 4–6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు– భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు– విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ముందుగా ఏప్రిల్ 3 – 4 తేదీల్లో ప్రధాని థాయ్‌లాండ్‌లో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టు–బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఆ తర్వాత థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. మోదీ తన పర్యటనలో రెండు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై చర్చించనున్నారు.

# కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల్లో అశాంతి

(మొదటి తరువాయి)

రాష్ట్రం అప్పులు మొత్తం రూ.4.42 లక్షలుగా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూ.8 లక్షల కోట్లు అప్పులున్నాయని దష్ప్రచారం చేస్తున్నారని కవిత విమర్శించారు. అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా నిజాలు చెప్పాలని అన్నారు. అబద్దాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని సూచించారు. ప్రజలు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల సమస్యలపై గళమెత్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతి రోజూ వినూత్న రీతిలో నిరసనలు తెలిపామని గుర్తుచేశారు. కేసీఆర్‌పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా సభలో నిరసన తెలిపామని అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్‌పై తాము చేసిన పోరాటానికి ప్రభుత్వం దిగొచ్చిందని, ఎప్పటికప్పుడు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తామని మండలి సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారని చెప్పారు. ప్రకటించిన విధంగా సీఎం ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేసేవరకు తాము ప్రశ్నిస్తూనే ఉంటామని కవిత అన్నారు. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో వాస్తవం లేదని, స్వయంగా ఇరిగేషన్ మంత్రి మండలిలో ఈ విషయం చెప్పారని అన్నారు. 'నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా..?' అని కవిత ప్రశ్నించారు. ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని చెప్పారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభ జరుగుతుందని ఆమె తెలిపారు. మహాకుంభమేళా తరహాలో సభను నిర్వహిస్తామని అన్నారు. ఇరవై ఐదు వసంతాల బీఆర్‌ఎస్ పార్టీ ఉత్సవాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కవిత పిలుపునిచ్చారు.

# సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకం అవివేకం

(మొదటి తరువాయి)

పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. అంతేకాదు, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఒక ప్రకటనపై కూడా ఆయన స్పందించారు. నిన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి, ఆ భూమిలో ఎటువంటి జంతువులు లేవని తప్పుగా పేర్కొన్నారు. అయితే, విద్యార్థులు, అధ్యాపకుల సమాచారాన్ని ప్రకారం, హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 700కు పైగా పుష్ప వృక్ష జాతులు, 10 రకాల సస్తన ప్రాణులు, 15 రకాల సరీసృపాలు , 200కి పైగా పక్షి జాతులు నివసిస్తున్నాయి. అంతేకాదు, అక్కడి శిలా నిర్మాణాలు ఏకంగా బిలియన్ సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నాయని వివరించారు. ఈ నిర్ణయాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పుబడుతూ, ఇది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఓ విపరీతమైన నిర్ణయం. ఒక వైపు ప్రకృతి రక్షణ అంటూ మాట్లాడుతూ, మరోవైపు ప్రకృతి నాశనానికి పాల్పడటం ఆశ్చర్యకరం. ఈ భూమిని వాణిజ్య కేంద్రంగా మార్చేందుకు, భారీ భవనాలు, షాపింగ్ మాల్స్ నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇది నగర భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చే చర్య అని మండిపడ్డారు.

# కేంద్ర ఉద్యోగులకు డీఏ 2 శాతం పెంపు

(మొదటి తరువాయి)

కేంద్ర ప్రభుత్వంలోని సుమారు 48.66 లక్షల మంది ఉద్యోగులకు, 66.55 లక్షల మంది పింఛనుదారులకు ప్రయోజనం చేకూరుతుంది. ఏడో వేతన సంఘం ఆమోదించిన సూత్రానికి అనుగుణంగా ఈ పెంపు నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పోషక ఆధారిత పీఅండ్‌కే ఎరువులకు సబ్సిడీ మంజూరు చేస్తూ కేంద్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. రూ.37,216 కోట్లు మంజూరు చేయనుంది. న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ పథకం కింద 28 రకాల పోషక ఆధారిత ఎరువుల గరిష్ట చిల్లర ధరను తయారీదారులు, దిగుమతిదారులు తగినంత స్థాయిలో నిర్ణయించేందుకు అనుమతి ఇచ్చింది. 2025 ఖరీఫ్ సీజన్‌లో (2025 ఏప్రిల్ 1 నుంచి 2025 సెప్టెంబర్ 30 వరకు) ఫాస్ఫరస్ అండ్ పొటాషియం (పీఅండ్‌కే) ఎరువులపై పోషక ఆధారిత సబ్సిడీ (ఎన్‌బీఎస్) రేట్లను మంత్రివర్గం ఆమోదించింది. ఎలక్ట్రానిక్స్ సరఫరా గొలుసులో దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చడానికి ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ తయారీ పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎలక్ట్రానిక్స్ భాగాల తయారీ వ్యవస్థలో భారీ పెట్టుబడులను (ప్రపంచ/దేశీయ) ఆకర్షించడంతో బలమైన వ్యవస్థను అభివ ృద్ధి చేయడంలో సహాయపడే పథకమని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రూ.59,350 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో రూ.4,56,500 కోట్ల విలువైన ఉత్పత్తుల ఉత్పత్తికి అవకాశం ఉంటుందని పేర్కొంది. 91,600 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పన జరుగుతుందని తెలిపింది. బీహార్‌లో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హెచ్‌ఎఎం)లో 4–లేన్ గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ పాట్నా–అర్రా–ససారాం కారిడార్ (ఎన్‌హెచ్–119ఎ) (120.10 కిలో మీటర్ల) నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బీహార్‌లోని కోసి మెచి ఇంట్రా–స్టేట్ లింక్ ప్రాజెక్ట్‌ను ప్రధాని కృషి సించాయి యోజన– యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్స్ ప్రోగ్రామ్ (పీఎంకెఎస్‌వై–ఏఐబీపీ) కింద చేర్చడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.6,282.32 కోట్లు, ఇందులో బీహార్‌కు కేంద్ర సహాయం రూ.3,652.56 కోట్లు ఉంటుంది.

# అర్హులందరికీ రేషన్ కార్డులు.. సన్నబియ్యం

(మొదటి తరువాయి)

పథకాన్ని మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 85 శాతం జనాభాకు సన్నబియ్యం ఆందనుంది. రేషన్ బియ్యాన్ని చాలామంది ఉపయోగించుకోవడం లేదు. దొడ్డు బియ్యం తినకుండా కొందరు బ్లాక్‌లో అమ్ముతున్నారు. అందుకే సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. బియ్యంతో పాటు త్వరలోనే పప్పు, ఉప్పు లాంటి ఇతర సరకులు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఏర్పాటు చేశాం అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఎంతమందికి కావాలన్నా అర్హతను బట్టి ఇస్తున్నాం. కార్డు లేకున్నా లబ్ధిదారుల జాబితాలో పేరు ఉంటే బియ్యం ఇస్తాం. రేషన్ బియ్యంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏటా రూ.10,665 కోట్లు– ఖర్చు చేస్తున్నాయని ఉత్తమ్ తెలిపారు. ఇప్పటికే కార్డుకు అర్హుల జాబితా సిద్ధం అయ్యిందన్నారు. సిఎం రేవంత్ చేతుల మీదుగా పథకం ప్రారంభం అవుతుందని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

-బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే చెల్లింపులు
-ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య రావొద్దు
-జూన్ చివరినాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తి కావాలి
-మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం
-రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**హైదరాబాద్, 28మార్చి, తరంగాలు :-** పైలట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని,బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి , రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు,వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, త్రాగునీరు,ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అటవీ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు, కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇండ్లను కేటాయించాలని అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్ధిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలో పట్టణంలోగానీ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటికొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు,హ్యాండ్ పంప్ లను తక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు .వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టిపరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తిచేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్, ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, షేక్ రిజ్వాన్ బాషా, దివాకరా టి ఎస్, అద్వైత్ కుమార్, రాహుల్ శర్మ, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య బ్యాంకులకు ధీటుగా డీసీసీబీలో అన్ని రకాల రుణ సేవలు

టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు





**ఐనవోలు,28మార్చి, తరంగాలు:** డీసీసీబీ ద్వారా వ్యవసాయ రుణాలే కాకుండా ఇతర వాణిజ్య బ్యాంకులకు ధీటుగా అన్ని రకాల రుణ సేవలు అందిస్తున్నామని, డిపాజిట్ల మీద ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీలు చెల్లిస్తున్నామని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తెలిపారు. శుక్రవారం నందనం రైతు సేవా సహకార సంఘం యొక్క 53 వ మహాజన సభలో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు పరిపాలన నివేదిక,ఆర్థిక సంవత్సరం బ్యాంకు, సొసైటీ యొక్క జమ,ఖర్చు,లాభనష్టాలు, ఆస్తులు, అప్పులను మహాజన సభ ముందు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. సహకార సంఘాలలోని సభ్యులకు బ్యాంకు ఖాతాదారులకు ఉచితమైన బ్యాంకులు సేవలు అందిస్తున్నామన్నారు. మార్ట్ (సూపర్ మార్కెట్) ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం ఆదాయం 5 లక్షలు,ఫర్టిలైజర్ ద్వారా 8 లక్షల రూపాయలు,ఇతర వ్యాపారాల ద్వారా సొసైటీకి 8 లక్షల వరకు ఆదాయం వచ్చిందన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు, డైరెక్టర్లు బుచ్చిరెడ్డి, ఎలెంద్ర, రామచంద్రం, యేసొబు, సంపత్ రావు,కుమార్,బాబు,సీఈఓ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## యువత,విద్యార్థులు ఆన్ లైన్ బెట్టింగ్, గేమ్స్ కు బానిస కావొద్దు

తల్లిదండ్రులు పిల్లల కదలికలపై నిఘా పెట్టాలి
బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జడల యశిల్ గౌడ్



**ఆలేరు ఆర్సీ, మార్చి28(తరంగాలు):** యువత, విద్యార్థులు ఆన్ లైన్ అక్రమ క్రికెట్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు పడి అప్పుల పాలై జీవితాలు నాశనం చేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,సామజిక వేత్త, జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ అన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్లలో బెట్టింగ్ కు పాల్పడి ఆన్లైన్ గేమ్స్ ఆడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అన్న భ్రమలో యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్స్ కి బానిసలుగా మారి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టి తప్పుడు మార్గంలో పయనించకుండా జాగ్రత్త వహించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలపై కోటి ఆశలతో రెక్కలు ముక్కలు చేసుకుని ఉన్నతమైన విద్యలు చదివించి ఉద్యోగాలలో స్థిరపడతారనే ఆశతో ఉన్నారని అలాంటి గొప్ప తల్లిదండ్రుల ఆశలని కల్లలు చేయవద్దని తెలిపారు. యువత పెడదారిని వదిలి సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులు, పెద్దల,గురువుల మాటలు విని ప్రయోజకులుగా ఎదగాలన్నారు. పిల్లలు ఉన్నత స్థాయిలో కూర్చున్నప్పుడే తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా మనల్ని గౌరవిస్తుందని తెలిపారు.

## ఆలేరు కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో జైభీం జైసంవిధాన్ కార్యక్రమం






ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కార్యక్రమ ఇంచార్జీ బొజ్జ సంధ్య రెడ్డి

**ఆలేరు ఆర్సీ, మార్చి28(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజున ఏఐసిసి, పీసీసీ పిలుపు మేరకు జైబాపు జైభీం జైసంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఈ కార్యక్రమ ఇంఛార్జి బొజ్జ సంధ్య రెడ్డిలు ముఖ్యఅతిథిలుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా




ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు. గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. నేడు పేద బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబుల్ ముఖ్యం అన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు అంబెడ్కర్ గాంధీ పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు.

## కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం




**ఆలేరు ఆర్సీ, మార్చి28(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి గ్రామంలో నివసిస్తున్న మన్నూరి భాగ్యమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యం బాగా లేక చనిపోవడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000/-ల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మేడి వెంకన్న, మాజీ సర్పంచ్ సుంకిశాల ఎల్లయ్య, దంతూరి యాదగిరి, దంతూరి వెంకటేశం, పంది పెంటయ్య, గ్యార లక్ష్మయ్య, పంది రవీందర్, పంది శ్రీధర్, గ్యార నరేష్, బద్దుల పాండు, దంతూరి శ్రీకాంత్, యేషబోయిన బిక్షపతి, ఏనుగుత్తల వీరన్న, కల్వకుంట్ల విట్టల్ రెడ్డి,గ్రామ శాఖ బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

## దొంగతనాల మీద అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్సై రజినీకర్



**ఆలేరు ఆర్సీ, మార్చి28(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రం మరియు పట్టణంలోని ఒకటవ వార్డులో శుక్రవారం రోజున ఆలేరు ఎస్సై రజినీకర్ ఆధ్వర్యంలో దొంగతనాల మీద అవగాహన సదస్సును నిర్వహించి దొంగలభారి నుండి విలువైన వస్తువులను ఎలా రక్షించుకోవాలో తెలియజేయడము జరిగినది. అలాగే అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరినారు. కొత్త వ్యక్తులకు ఇల్లు అద్దెకిస్తే వారికి సంబంధించిన ఆధార్ కార్డును తప్పకుండా తీసుకోవాలని చెప్పినారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, పీసీ నవీన్, కానిస్టేబుల్ రాజు,ద్వారపు శంకర్, సిద్ధంకి మాధవరెడ్డి, సంతోష్, గిరి, మొదలగువారు పాల్గొన్నారు.

# ఆర్టిసి కార్మికుల సేవలు ప్రశంసనీయం

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ఆర్టిసి సిబ్బందికి ఆర్థిక ప్లానింగ్ పై అవగాహన కార్యక్రమాలు**
**-బస్సు డిపోలో ఆర్టిసి సిబ్బందికి వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 28(తరంగాలు) ఖమ్మం :** ప్రజల జీవన వ్యవస్థ సజావుగా జరిగేందుకు కృషి చేస్తున్న ఆర్టీసీ కార్మికుల సేవలు ప్రశంసనీయమనీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొనియాడారు. గురువారం ఖమ్మం బస్సు డిపోలో ఆర్టిసి సిబ్బందికి జిల్లా కలెక్టర్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....శరీరంలో రక్తం ఎంత ముఖ్యమో ప్రజలకు సేవలు అందించే ఆర్టిసి కూడా అంతే ముఖ్యమని,ప్రజలకు చాలా సేవలను ఆర్టిసి కార్మికులు అందిస్తున్నారని,వీరి కృషి ఫలితంగా నేడు విద్యార్థులకు విద్య,మహిళలకు ఉపాధి



అవకాశాలు, ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందుతున్నాయని ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు.డ్రైవర్లు,కండక్టర్లు చాలా కష్టపడి పని చేస్తున్నారని,ప్రస్తుత వేసవి కాలంలో వారికి ఉపయోగపడే విధంగా జిల్లా యంత్రాంగం తరుపున 650 బాటిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఆర్టిసి కార్మికుల పిల్లల చదువులు,డిపోలో ఇతర సౌకర్యాలు,ఇబ్బందులను తమ పరిధి మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు .సమాజంలో మనం ఎంత బాగా పని చేసినా గుర్తింపు రాదని,మనం లేని సమయంలో లోటు బాగా తెలుస్తుందని,అటువంటి విభాగాల్లో ఆర్టిసి ఒకటని అన్నారు.ఆర్టీసీ కార్మికులకు ఉన్న సమస్యలను డిపో మేనేజర్ కు అందించాలని,జిల్లా పరిధిలో పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.ఆర్టిసి కార్మికులందరికీ ఫైనాన్షియల్ ప్లానింగ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ప్రత్యేకంగా పంపి శిక్షణా తరగతులు ఏర్పాటుకు సహకారం అందిస్తామని అన్నారు.మహిళా కండక్టర్లు,సిబ్బందికి మార్గ మధ్యంలో ఉన్న అవసరమున్న చోట పెట్రోల్ బంక్ లలో ప్రత్యేకంగా టాయిలెట్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్,మెకానికల్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ మల్లయ్య,డిపో మేనేజర్ దినేష్ కుమార్,డ్రైవర్లు, కండక్టర్,సిబ్బంది,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు అడ్డుకుంటున్న పంచాయతీ కార్యదర్శి..



**-అనుమతులు పొందాకే నిర్మాణ పనులు చేపట్టాం..**
**-అన్ని అనుమతులు ఉన్నాయని బాధితుడి ఆరోపణ..**



**ఐనవోలు, 28మార్చి,తరంగాలు:** ఐనవోలు మండలం పంతిని గ్రామంలో నూతన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి అన్ని అనుమతులు ఉన్నప్పటికీ గ్రామ కార్యదర్శి కావాలని ఆటంకాలు సృష్టిస్తూ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను అడ్డుకుంటున్నారని ఫంక్షన్ హాల్ యజమాని మెరుగు రమేష్ ఆరోపించారు. బాధితులు మెరుగు రమేష్ తెలిపిన వివరాల ప్రకారం 323. సర్వేనెంబర్. భూమిని నాలా కన్వెన్షన్ చేసుకుని కూడా పర్మిషన్ తీసుకున్నట్లు చెప్పారు.పంచాయతీ కార్యదర్శి ఫంక్షన్ హాల్ కు "కుడా" అనుమతి లేదంటూ నోటీసులు జారీ చేసి కావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు చెప్పారు. ఇరిగేషన్ అధికారులు, కూడా అధికారులు రెవెన్యూ మండల తాసిల్దార్, అగ్నిమాపక అధికారుల అనుమతులు తీసుకున్నట్లు చెప్పారు. నిర్మాణంపై బ్యాంకులో లోన్ తీసుకున్నట్లు చెప్పారు.పూర్తి డాక్యుమెంట్ లేనట్టయితే బ్యాంకు లోన్ మంజూరు ఎలా అవుతుందని బాధితుడు ప్రశ్నించారు. కావాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉద్దేశపూర్వకంగా నిర్మాణ పనులకు ఆటంకం కలిగిస్తూ తనను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు బాధితుడు వాపోయాడు. తనపై ఒత్తిడి తీసుకువస్తూ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను అడ్డుకుంటుందని ఆరోపించారు. ఫంక్షన్ హాల్ ప్రాజెక్టు ఖర్చు మొత్తం పై 1శాతం కమిషన్ గ్రామ కార్యదర్శి అడుగుతున్నట్లు ఆరోపించారు .కమిషన్ ఇవ్వకపోవడంతోనే ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు అనేక ఆటంకాలు కలిగిస్తుందని తెలిపారు.అన్ని అనుమతులు పొందినప్పటికీ నోటీసులు జారీచేసి గ్రామ సిబ్బందితో నిర్మాణ పనులకు ఆటంకాలు కలిగిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు బాధితుడు మెరుగు రమేష్ ఆరోపించారు. లెవెల్ వన్,లెవల్ టు మాన్యువల్ గా పర్మిషన్ డాక్యుమెంట్ గ్రామ కార్యదర్శికి సబ్మిట్ చేసినప్పటికీ టెక్నికల్ పర్మిషన్ రావాలి అని కుంటి సాకులు చెబుతూ పనులకు ఆటంకం కలిగిస్తున్నారని అన్నారు. అధికారులు ఆఫీసులో టెక్నికల్ ప్రాబ్లం వల్ల ఆన్లైన్ అనుమతి పత్రాలు ఇవ్వలేకపోయామని మ్యానువల్ గా లేఅవుట్ "కుడా" కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అనుమతి పత్రాలు జారీ చసిన పత్రాలను మీడియా ఎదుట ప్రదర్శిస్తూ ఫంక్షన్ హాల్ యజమాని మెరుగు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవడంతో పాటు అన్ని అనుమతులు ఉన్న తన నిర్మాణ పనులకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని బాధితుడు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**పంతిని గ్రామ కార్యదర్శి వివరణ....**

పంతిని గ్రామ కార్యదర్శిని వివరణ కోరగా ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులపై కూడా అధికారులు, ఎంపీడీవో కార్యాలయం నుండి నిర్మాణ పనులు నిలిపివేయాలని పై అధికారులు ఆదేశాలు జారీ చేశారని... అందులో భాగంగానే అధికారుల ఆదేశాల మేరకే ఫంక్షన్ హాల్ యజమానికి నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. అనుమతులు సక్రమంగా ఉంటే తనకు ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపిన కార్యదర్శి ప్రభుత్వ నిబంధనలకు లోబడే వ్యవహరిస్తానని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వివరణ ఇచ్చారు.

## తిరుమల స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, మార్చి28(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,మరియు మండల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పట్టణ కమిటీ పాదయాత్ర

**కార్యకర్తలకు ఎండతాపం నుంచి ఉపశమనం కోసం మజ్జిగ ప్యాకేట్ల పంపిణీ**



**ఆలేరు ఆర్సీ, మార్చి28(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జరిగిన పాదయాత్రలో పాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులకు ఎండ తాపం నుండి ఉపశమనం కలిగించేందుకు రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి పేద ప్రజల పట్ల తనకున్న సేవా భావం చాటుకున్నారు.

# ఓపెన్ స్కూల్ థియరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**
**ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఓపెన్ ఎస్.ఎస్.సి,ఇంటర్ పరీక్షల నిర్వహణ**

**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 28(తరంగాలు) ఖమ్మం :** తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ తరగతి,ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం అదనపు కలెక్టర్,కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఓపెన్ స్కూల్ పదవ తరగతి,ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు నిర్వహించే పదవ తరగతి,ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఓపెన్ పదవ తరగతి పరీక్షలు రాసే 655 మంది అభ్యర్థులకు 4 పరీక్షా



కేంద్రాలు,898 మంది ఇంటర్ అభ్యర్థులకు మరో 4 పరీక్షా కేంద్రాలను జిల్లా కేంద్రంలో సిద్ధం చేసినట్లు తెలిపారు.ఈ పరీక్షల పర్యవేక్షణకు 8 సిట్టింగ్ స్క్వాడ్,2 ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశామని అన్నారు.పరీక్షా కేంద్రాల లోపలికి సెల్ ఫోన్,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఎవరికి అనుమతి లేవని అదనపు కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ గది నందు సీసీ కెమెరా ఏర్పాటుకు జిల్లా విద్యాశాఖ అధికారి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ నుంచి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాల తరలింపుకు తగిన బందోబస్తు కల్పించాలని అన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద బి.ఎన్.ఎస్.163 సెక్షన్ అమలు చేయాలని,పరీక్షా కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ షాపులు మూసి వేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఏఎన్ఎం అత్యవసర మందుల కిట్, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో అందుబాటులో ఉండాలని అన్నారు.పరీక్ష సమయానికి అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని,నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని తెలిపారు.త్రాగునీటి సరఫరా,పరీక్షా కేంద్రాల వద్ద పారిశుధ్య నిర్వహణ పనులను మున్సిపల్ అధికారులు చేపట్టాలని అన్నారు.పరీక్షలకు సంబంధించిన సమాధాన పత్రాలు పోస్టల్ శాఖ ద్వారా డి.ఆర్.డి.సి.సెంటర్ కు పంపేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.అధికారులంతా సమన్వయంతో పని చేసి పరీక్షలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర వర్మ,జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి,ఓపెన్ స్కూల్ జిల్లా కన్వీనర్ పాపారావు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జనం మంచే తన మంచిగా భావించే నాయకుడు మన గోపన్న

**-కన్న తల్లికి సాటి,అన్నపూర్ణకు మేటి**



**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 28(తరంగాలు) ఖమ్మం :**

నేలకొండపల్లి మండలం:ఎన్ని తరముల నాటిదో మన ఊరు,ఎన్ని వరముల తోటిదో మన ఊరు అని నమ్మిన వ్యక్తి ఈ నాయకుడు,నాయకుడంటే బాధ్యత వహించటం కాదు బాధ్యతతో సేవ చేయడం. నిజాయితీ నిబద్ధతకు నిలువెత్తు రూపం,చెన్నారం గ్రామం ముద్దుబిడ్డ మేధావి,విద్యావంతుడు,సంస్కరణ వేత్త మన గోపన్న.గ్రామానికి సేవలు చేయాలని దృఢ సంకల్పంతో రాజకీయాల్లో అడుగు పెట్టి తనదైన శైలిలో గ్రామ యువతకు,విద్యార్థులకు,క్రీడాకారులకు చేయూతనందిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న యువ నాయకుడు గోపీనాథ్.పాలేరు నియోజకవర్గం, నేలకొండపల్లి మండలం, చెన్నారం గ్రామం గంజికుంట్ల గోపీనాథ్ వయసు 45 గ్రామంలోని పుట్టి తన గ్రామానికి ఏదైనా మంచి చేయాలి అనే ఆలోచనతో గ్రామ యువతకు అందుబాటులో ఉంటూ క్రీడాకారులకు, విద్యార్థులకు,గ్రామ యువకులకు తనదైన శైలిలో గ్రామానికి తన తోడ్పాటును అందిస్తున్న యువ నాయకుడు గోపీ విద్యార్థి దశ నుంచి మంచి ఆలోచనలతో క్రీడా స్ఫూర్తితో తనదైన శైలిలో గ్రామ యువతను మంచి క్రీడాకారులుగా, విద్యావంతులుగా చేయాలని ఆలోచన ఉండేది. గత కొన్ని సంవత్సరాలుగా క్రీడాకారులకు క్రికెట్, షటిల్,క్యారం బోర్డు,చెస్, కబడ్డీ క్రీడాకారులకు తన సొంత ఖర్చులతో కావలసిన ఆట వస్తువులను అందించటం క్రీడా స్ఫూర్తిని క్రీడాకారుల్లో పెంచడం తోపాటు విద్యార్థులు మంచిగా చదువుకోవాలని పుస్తకాలు కొన్ని ఇతర వస్తువులను అందించటం విద్యార్థులు ఈ సమాజంలో ఉన్నతమైన స్థానాన్ని చేరుకోవాలంటే చదువు క్రీడాల ద్వారానే అది సాధ్యమని మొదటి నుంచే విద్యార్థులను క్రీడాకారులను ప్రోత్సాహం అందించేవాడు.గోపీనాథ్ మాటల్లో చెన్నారం గ్రామం. సాధారణంగా అందరూ అంటుంటారు నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుందని నేను అంటాను మన ఊరు మంచిదైతే ప్రపంచమే అందంగా ఆహ్లాదకరంగా ఉంటుందనిమా వూరిలో నీళ్ళు ఏరులై పారుతునే ఉంటుంది,మేము ఎప్పుడు నీటి సమస్యను చూడలేదు. మా చుట్టూ వున్న నేల ,పొలాలు సస్యశామలమై పచ్చదనంతో హరిత వర్ణములో ఎప్పుడూ కంటికి,మనస్సుకు ఇంపుగా సొంపుగా ఉంటూనే వున్నాయి.ఏడాది పొడుగునా పంటలు పండే సారవంతమైన భూములు ఉన్న ప్రాంతం మా ఊరులో కరువు కాటకాలు గాని,ప్రకృతి కన్నెర్ర చేయటం గాని చేయలేదు,మేము ఎరగము.అభ్యుదయ రైతులు,ప్రకృతి వ్యవసాయకులు, పశుపోషకులు కొదవలేదు మా ఊర్లో మా ఊరు ప్రవాసుల గురించి ఎంత చెప్పినా తక్కువే.ప్రపంచంలో ఎక్కడ స్థిరపడినా మూలాల్ని మరచిపోని మహనీయులు మా గ్రామస్తులు.వారి వదాన్యత కి గుర్తులు మా ఊరు బడిలో,గుడిలో ,ఆఖరికి స్మశానంతో పాటు గ్రామంలో అడుగడుగునా కనిపిస్తాయి అని నమ్మి నాయకుడు గోపీనాథ్.ఈసారి గ్రామ సర్పంచ్ గా పోటీ చేసి గెలిచి గ్రామాన్ని ముందుకు నడిపించాలని దృఢ సంకల్పంతో ఈ యువ నాయకుడు అడుగులు వేస్తున్నాడు.

## అంతర్ రాష్ట్ర చెడ్డి గ్యాంగ్ దొంగల ముఠా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కాజీపేట పోలీస్ స్టేషన్ ప్రజలకు సీఐ సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి**



**కాజీపేట,28మార్చి,తరంగాలు:**

వరంగల్ నగరంలో చెడ్డి గ్యాంగ్ అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సంచరిస్తుందని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాజీపేట సిఐ సుధాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఇంటి నుంచి బయటికి వెళ్లేవారు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఇంటికి తాళం వేసిన తరువాత తాళం కనిపించకుండా డోర్ కర్టెన్‌లను వేయాలని,గేటుకు తాళం లోపలివైపు నుండి వేసి జాగ్రత్త వహించాలని చెప్పారు.ఇంట్లో పగలు,రాత్రి చిన్న విద్యుత్ బల్బు వెలిగేలా ఏర్పాటు చేయాలని సూచించారు.ఇళ్లు, పరిసరాలు,లోపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100 డయల్ ద్వారా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఎడవల్లి రాంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ..



**పాలేరు ఆర్సీ 28మార్చి(తరంగాలు).**

పాలేరు నియోజవర్గం :కూసుమంచి మండలం పాలేరు కేంద్రమైన ఇటీవల కాలంలో అనారోగ్యా కారణంగా ఎడవల్లి మాణిక్యమ్మ చనిపోయారు. విషయం తెలుసుకొని వారి కుమారుడు ఎడవల్లి రాంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య,మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మాజీ ఎంపీటీసీ బజ్జూరి రాంరెడ్డి,జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న, బీసీ సెల్ నూకల మల్లయ్య,దాసరి వెంకన్న,మాజీ డైరెక్టర్ పడిశాల గోపి,బత్తుల ఉప్పయ్య స్థానికులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ బాయ్ కుటుంబానికి ఎస్ఆర్ఆర్ చైర్మన్ పరుపాటి ఆర్థిక సహాయం



**రాయపర్తి,28మార్చి, తరంగాలు:**

బిఆర్ ఎస్ పార్టీ ఆఫీస్ బాయ్ కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం ఆఫీస్ బాయ్ పిల్లి కృష్ణ కాంత్ శుక్రవారం ప్రమాదవశాత్తు నీటిలో పడి మరణించగా బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం నిర్వహించిన అంతిమ యాత్రలో పాల్గొని దహన సంస్కారాల నిమిత్తం 15,000 రూపాయలు తక్షణ ఆర్థిక సహాయం చేశారు.ఈ ఆర్థిక సహాయంను బాధిత కుటుంబ సభ్యులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగారెడ్డి అందజేశారు.అదేవిదంగా బాధిత వారి కుటుంబానికి మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మాజీ సర్పంచ్ గారె నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,పార్టీ ముఖ్య నాయకులు చందు సతీష్,కిషోర్,పూస కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువతకి న్యాయం చేయాలి






**-కలెక్టరేట్ ఎదుట మహిళల నిరసన**

**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 28(తరంగాలు) ఖమ్మం :**

ప్రేమ ,పెళ్లి,పేరుతో మాయమాటలు చెబుతూ శారీరికంగా వాడుకొని,వివాహానికి తిరస్కరించి, మోసానికి పాల్పడిన నిఖిల్ తో పాటు అతని తల్లిదండ్రులు,సోదరీ ఆమె భర్తను వెంటనే అరెస్టు చేసి,రిమాండ్ కు తరలించాలని,జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వీరమాత సావిత్రిబాయి పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మహిళలు నిరసన ప్రకటించారు.అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి (రెవెన్యూ)కి బాధితురాలి ఫిర్యాదును అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి,జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి,జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ,కార్యదర్శి స్పందన మాట్లాడుతూ....సత్తుపల్లి లో మైనా గిరిజన బాలికను నిఖిల్ అనే యువకుడు ప్రలోభాపర్చి,శారీరికంగా లొంగ తీసుకున్న విషయం ను ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అతని తండ్రి భూక్య శంకర్ లాల్ భార్య సుజాతల దృష్టికి తీసుకెళ్లగా వారు ఎంగేజ్మెంట్ చేశారని,ఆ తర్వాత రకరకాల కారణాలు చెబుతూ కాలయాపన చేసి,చివరికి వివాహానికి నిరాకరించారని తెలిపారు. నిందితులు,పోలీసులు కుమ్మక్కై, కేసు తీవ్రతను తగ్గించే విధంగా ఎఫ్.ఐ.ర్ ను రూపొందించారని ఆరోపించారు. దీని వెనుక సత్తుపల్లి ఎమ్మెల్యే భర్త హస్తముందని అందరూ భావిస్తున్నారని పేర్కొన్నారు. అనేక కేసులు రాజకీయ నాయకుల జోక్యం,పోలీసుల కుమ్మక్కు కారణంగా నీరు కారీ పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అత్యధిక ఎస్సీ ఎస్టీ కేసులలో న్యాయం జరగటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి,బాధితులకు న్యాయం కలిగించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఇటీవల పువ్వాడ ఉదయ నగర్ లో సంగ పంగా అలియాస్ పందుల లక్ష్మి ను అక్కడ మాజీ సర్పంచ్ సోదరుడు నరసింహారావు చేసిన మోసంపై కూడా ఫిర్యాదు చేశామని,ఆ కేసు లో కూడా ఇప్పటివరకు బాధితురాలు లక్ష్మికి న్యాయం జరగలేదని విమర్శించారు. ఖమ్మంలోని మహిళా కళాశాల లో ఒక ఉద్యోగిని పట్ల అక్కడ ఉద్యోగి చేసిన దారుణంపై సైతం ఎలాంటి చర్యలు లేవని తెలిపారు.వీటన్నిటిపై తమ సంఘం ఆధ్వర్యంలో దశాల వారి ఆందోళన కార్యక్రమాలను తలపెడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సమితి నాయకులు అధికార ప్రతినిధి త్రివేణి,జిల్లా గౌరవ సలహాదారులు లక్ష్మి ,ప్రమీల,రఘాన్సీ,లలిత,శ్రీదేవి,సంధ్య,సుభద్ర, లక్ష్మీబాయి,నాగేంద్ర,విజయలక్ష్మి,రమణి,జ్యోతి, సుజాత,శ్వేత,సృజన,కవిత పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక బీజేపీ దృష్టికోణం

**-బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



**వరంగల్ ప్రతినిధి,28మార్చి,తరంగాలు:**

ఒకే దేశం,ఒకే ఎన్నిక ద్వార అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఈ అంశం పై శుక్రవారం బీజేపీ వరంగల్ జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ సభ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో ఒకే దేశం,ఒకే ఎన్నిక బిజెపి దృష్టికోణం-భారత దేశంలో ఏకకాలిక ఎన్నికల సంస్కరణల పై నిర్వహించిన కార్యశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని బీజేపీ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.ఒకే ఎన్నిక వల్ల సంపద,వ్యయ నియంత్రణ,ప్రతి ఎన్నిక కోసం ఖర్చు చేసే వేల కోట్ల రూపాయల ప్రజా ధనం ఆదా అవుతుందని తెలిపారు.శాశ్వత అభివృద్ధి, ప్రభుత్వం పాలనపై దృష్టి సారించేందుకు వీలవుతుందని,తరచూ జరిగే ఎన్నికల వల్ల పాలనా పనులు అంతరాయమవ్వకుండా ఉంటాయన్నారు. ఎన్నికల కమిషన్‌పై భారం తగ్గింపు-నిరంతర ఎన్నికల నిర్వహణ భారాన్ని తగ్గిస్తుందని, సిబ్బంది వినియోగం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ, అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతం,ఎన్నికల కోడ్ కారణంగా అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం తగ్గుతుందని అన్నారు.రాజకీయ స్థిరత్వం,అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి జరగడం వల్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం పెరుగుతుందని తెలిపారు.ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి లోకసభకు,శాసనసభకు స్థానిక సంస్థలైన జిల్లా పరిషత్ ,మండల పరిషత్తు సర్పంచులు ,పురపాలిక,నగరపాలిక,మహానగర పాలిక,ఎన్నికలు జరగాలని బీజేపీ 1984 నుండి ఈ ప్రతిపాదన చేస్తుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వన్ నేషన్,వన్ ఎలక్షన్ జిల్లా కో కన్వీనర్లు రేసు శ్రీనివాస్,షేర్ల అనిల్ కుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,గురుమూర్తి శివకుమార్,రత్నం సతీష్ షా,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,జిల్లా పదాధికారులు,మండల వన్ నేషన్,వన్ ఎలక్షన్ కన్వీనర్,కో కన్వీనర్లు, బీజేపీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# కొప్పు కృష్ణ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం.




**కడ్తాల్,28 మార్చ్, తరంగాలు ప్రతినిధి:** కడ్తాల్ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ఆవరణలో కొప్పు కృష్ణ ఆధ్వర్యంలో కీర్తిశేషులు కొప్పు లక్ష్మమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అమ్మానాన్నలైన కొప్పు లింగయ్య-వసంత దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. సమాజానికి మనము ఏదో మంచి చేయాలనే ఉద్దేశంతో అదేవిధంగా కీర్తిశేషులు లక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేసే భాగ్యం నాకు కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దశరథ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ మాజీ సర్పంచ్ ఎల్లన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాల పరమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యట నరసింహ,జోగు వీరయ్య, యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిఖ్యా నాయక్, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రామకృష్ణ, టిఆర్ఎస్ నాయకులు మంగళపల్లి నరసింహ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్, మాజీ ఎంపిటిసిలు గురిగల్ల లక్ష్మయ్య, చేగూరి వెంకటేష్, మాజీ సర్పంచ్ హరిచంద్ర నాయక్, మాజీ ఉపసర్పంచ్ వినోద్, మాజీవార్డు సభ్యులు గురిగల్ల రామచంద్రి ,కుమార్ మంకీ శ్రీను, హెచ్ఆర్ మహేష్, యువజన నాయకులు బొల్లం నరేష్, కాలె వెంకటేష్, ఒగ్గు మహేష్ , క్యామా రాజేష్, ఎండి ఇమ్రాన్,గుడెపు మహేష్ , కంబాలపల్లీ అంజి ,హీరా నాయక్ ,సురేష్, నాగార్జున ,తుప్పరీ మహేష్ , భాను, క్యామామహేష్, శ్రీకాంత్, శివ, రామకృష్ణ ,రాఘవ, నిఖిల్, వంశి, కర్ణకర్, రాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాపై వి ఓ ఎ లకు శిక్షణ కార్యక్రమం



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 28,(తరంగాలు ):** మండలంలోని స్వర్ణ భారత్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో సైబర్ నేరాల నియంత్రణ కార్యక్రమంలో స్థానిక ఎస్సై అధ్యక్షతన వివోఏలకు అవగాహన కల్పించడం జరిగింది, ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ రకాల సైబర్ నేరగాండ్ల రకరకాలుగా ప్రజలను మోసం చేస్తారో యాప్ ల గురించి వివో ఏ లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎం నిర్మల, ఏపిఎం రవీందర్,సీసీలు శ్రీనివాస్, సోమయ్య, ప్రవీణ్, రాధిక, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ని కలిసిన డీఎస్సీ 2008 కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు



**నర్సింహులపేట మార్చి 28 తరంగాలు** నర్సింహుల పేట మండల కేంద్రంలో ఒక ఉపాధ్యాయుని పదవీ విరమణ కార్యక్రమునకు విచ్చేసిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,బొకే లతో సత్కరించి తమ యొక్క వేతనాలకు సంబంధించిన విధి విధానాలను ఏర్పాటు చేయడం లో కృషి చేయాలని మరియు తక్కువ వేతనం తో సుదూర ప్రాంతంలో ఉద్యోగం చేయడం అనేది భారంగా మారుతున్నందున స్థానికత ఆధారంగా ఉద్యోగాల్లో తీసు కునే విధంగా ప్రభుత్వం తో మాట్లాడి మాకు సహకరించాలని వినతి పత్రాన్ని అందజేశారు..ఈ కార్యక్రమంలో డీఎస్సీ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరుగు.భాస్కర్, రాజరత్నం, శ్రీనివాస్ ,అజయ్, శ్రీలత, స్వప్న, మాధవి, లక్ష్మీ కళ తదితరులు పాల్గొన్నారు

# పిటిఐ టీచరు దశ కర్మలకు ఆర్థిక సాయం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 28 తరంగాలు:** పిటిఐ సభ్యుడైన జడ్పీహెచ్ఎస్ కండెగుండ్ల హైస్కూల్లో పనిచేస్తున్నటువంటి నాగేశ్వరరావు ఆర్ట్ టీచర్ రెండు సంవత్సరాలు నుంచి పెరాలసిస్ వచ్చి మంచానని పడ్డ కారణంగా 26.3.2025 రోజున పరమపదించారు.అతనికి ఆర్థిక సహాయం చేయుట కొరకై మన పీ.టి.ఐ మిత్రులు కొంతమంది ఇచ్చినటువంటి అమౌంట్ శుక్రవారం 28.3.2024 రోజున వాళ్ళ ఇంటికి వెళ్లి ఇవ్వడం జరిగింది.ఇచ్చిన మొత్తము 6400 దీనికి సహకరించిన పిటిఐ మిత్రులందరికీ ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి ప్రభాకరు. కోశాధికారి అంబరీష. కార్యదర్శి నారాయణ. జిల్లా సభ్యులు గుడెల్లి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఉద్యోగుల అనుభవాలను యువ ఉద్యోగులకు అందించాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-నిష్పక్షపాతంగా పని చేయడం అధికారుల దృక్పథం కావాలి**

**-6 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన ప్రస్థానం కార్యక్రమం**

**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 28(తరంగాలు) ఖమ్మం :** సీనియర్ ఉద్యోగుల అనుభవాలను యువ ఉద్యోగులకు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి మార్చి నెలలో పదవి విరమణ పొందుతున్న 6 మంది సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్నారు. మార్చి నెలలో జిల్లా వైద్యారోగ్య శాఖ పరిధిలో కొణిజెర్ల ఎం.పి.హెచ్.ఎస్. వద్ద ఫార్మాసిస్టుగా పని చేస్తున్న ఎం. మల్లిఖార్జున రావు, సర్వే ల్యాండ్ రికార్డ్ డిఎంయూ కార్యాలయంలో డిప్యూటి ఐఓఎస్ గా పని చేస్తున్న డి. బాలాజి,ఈఈ ఆర్ అండ్ బీగా పని చేస్తున్న ఎం. బాల హేమలత, తిరుమలాయపాలెం మండల తహసిల్దార్ గా పని చేస్తున్న పి. రామకృష్ణ,డిఆర్డిఏలో ఈఓ ద్వాక్రాగా పని చేస్తున్న



ఎన్. సత్యవతి, ఖమ్మం ఎస్సీ బాలికల హాస్టల్లో కుక్ గా పని చేస్తున్న సిహెచ్.రాధ పదవి విరమణ పొందుతున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ ఉద్యోగం చేశారు,విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు,కుటుంబ నేపథ్యం,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.నేడు పదవి విరమణ పొందుతున్న ఆరు మంది సిబ్బందిలో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులతో గత 8 నెలలుగా దగ్గర ఉండి పని చేసే అవకాశం తనకు లభించిందని కలెక్టర్ తెలిపారు.పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించారని,నిర్విరామంగా పని చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రతి ఉద్యోగికి పదవి విరమణ లభిస్తుందని,ప్రస్తుతం పరిపాలనలో మనకు గట్టి పునాది ఉందంటే,మన పూర్వీకులు చేసిన కష్ట ఫలితమని అన్నారు. ప్రతి నెలా పదవి విరమణ పొందే సిబ్బందికి మన జిల్లాలో ఘనంగా వీడ్కోలు పలకడంతో పాటు వారి అనుభవాలను ముందు తరాల సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.అధికారులు కాలానుగుణంగా మార్పు చెందాలని అన్నారు. ఒకప్పుడు అధికారులకు మాత్రమే తెలిసిన ప్రభుత్వ కార్యక్రమాల నిబంధనలు,పరిజ్ఞానం నేడు అందరికి అందుబాటులోకి వచ్చిందని అన్నారు. నిష్పక్షపాతంగా పని చేయడం అధికారుల దృక్పథం కావాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ లు పదవి విరమణ పొందుతున్న వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో ఏ.పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది,రిటైర్మెంట్ పొందే ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణం



**కేసముద్రం,మార్చి 28, (తరంగాలు)** బిచ్యనాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ తండాలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 5లక్షల రూపాయలతో సీసీ రోడ్డును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బిచ్యనాయక్ తండా కాంగ్రేస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గుగులోత్ యాకుబ్ మాట్లాడుతూ మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ చొరవతో రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగార్జున,గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామ రైతులకు తొలగనున్న కరెంటు కష్టాలు

**ఫలించిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ పోరాటం.**

**గూడూరు గిరిజన గ్రామ రైతుల హర్షం.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 28 తరంగాలు:** స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు దాటినా గూడూరు మండలం మాచెర్ల ,మట్టేవాడ,నెలవంచ ఏజెన్సీ గ్రామల రైతులకు కరెంట్ కష్టాలు తీరలేదు. చుట్టూ అటవీ ఉండడం మూలంగా ఫారెస్ట్ అధికారులు క్లియరెన్స్ ఇవ్వకపోవడం తో పంట పొలాలకు కరెంటు సరఫరా లేదు.దీంతో పంట పొలాలకు నీరు అందక పంటపొలాలు ఎండిపోతున్నాయి. అని ఈ అంశంపై గ్రామ గిరిజన రైతులు ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ దృష్టి కి తీసుకెళ్లగా వెంటనే దీనికి స్పందించిన ఎమ్మెల్యే డా.మురళి నాయక్ జిల్లా అటవీ శాఖ అధికారులు చుట్టు కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగారు అయిన పలితం లేదని స్వయంగా తానే రాష్ట్ర అరణ్య భవనానికి వెళ్ళి దాన్ని పలుసార్లు తిరిగి (par-wesh app) అప్లోడ్ చేయించారు.కానీ అది సాంక్షన్ కావాలి అంటే 7 కోట్ల రూపాయలు విద్యుత్ శాఖ కు





కేటాయించాలని తెలియజేశారు.దీంతో ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవడంతో సందిగ్ధంలో పడ్డ ఎమ్మెల్యే శుక్రవారం రోజున హైదరాబాద్ సచివాలయంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేల సమీక్ష సమావేశంలో మళ్ళీ రైతుల బాధను తెలిపాడు.దీనికి ఆమె స్పందించి అటవీ శాఖ అనుమతులు ఇప్పించి,రూ.7 కోట్ల తో రైతులకు శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.దీనితో గిరిజన గ్రామాల్లో ప్రజలు ,రైతులు హర్షము వ్యక్తం చేస్తున్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ..నాయిని






**-మనలో సోదర భావాన్ని పెంపొందించే ఇఫ్తార్ విందు దోహదం చేస్తుంది**

**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**వరంగల్ ప్రతినిధి,28మార్చి,తరంగాలు:** పవిత్ర రంజాన్ మాసాంతం ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.కాజిపేట లోని జామా మస్జిద్ మరియు పారడైజ్ ఫంక్షన్ హాల్ లో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనతరం ముస్లిం సోదరులకు అడ్వాన్సు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాజ్ కమిటీ చైర్మన్ ఖుస్రు పాషా, మీర్జా అజీజుల్లా బేగ్, సయ్యద్ రజాలి, సుంచు అశోక్, అబు బాకర్, మొహమ్మద్ యూనస్, తహశీల్దార్ భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు ఇవ్వాలి







**-ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పాదయాత్రలో చెరుపల్లి సీతారాములు డిమాండ్**

**ఆలేరు ఆర్సీ, మార్చి 28(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం రోజున పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు వివిధ రకాల పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్ర కార్యక్రమాన్ని ద్వారకానగర్ లో కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రారంభించి మాట్లాడుతూ పట్టణంలో ఉన్న వందలాది మంది పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు ప్రభుత్వాలు ఇవ్వకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పట్టణంలో స్థిర నివాసం ఉంటున్న స్థలం లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, స్థలం ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీతారాములు డిమాండ్ చేశారు. మండే ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రజల సమస్యలు పరిష్కరించాలని పాదయాత్ర నిర్వహిస్తున్న పాదయాత్ర బృంద సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ ఆలేరు పట్టణం పేరుకు నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ నియోజకవర్గ స్థాయిలో ఇది అభివృద్ధి చెందలేదని దీనికి పాలకవర్గాల నిర్లక్ష్యమే కారణమని అన్నారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని అదేవిధంగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని100 పడుకల ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని చెరుపల్లి డిమాండ్ చేశారు. జాతీయ రహదారి దగ్గరగా ఉండటం వలన రోడ్డు ప్రమాదాల బారిన పడినటువంటి ప్రజలను రక్షించే విధంగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు అందించలేకపోతుందని ఆసుపత్రిలో ఐసీయూ సేవలను ప్రారంభించి 100 పడుకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తేనే ఇక్కడ ప్రజల వైద్య సేవలు పొందే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.ఈ ప్రాంతానికి సాగు తాగు నీరు అందించే గంధ మల్ల రిజర్వాయర్ ను నిర్మించాలని ఆలేరు వాగులో నీరు నెలకొద్ది ప్రవహించి పైప్రాంతానికి వెళ్తున్నప్పటికీ ఆలేరు ప్రాంతంలో వ్యవసాయ భూములలో కానీ మంచినీటి బోర్లలో కానీ నీటిమట్టం పెరగలేదని పట్టణంలో అనేక మంది రైతులు మొరపెట్టుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన ఆలేరు వాగులో చెక్ డాములు నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత తాగు నీటి అవసరాలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, పట్టణ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్, మండల కార్యదర్శి దుపటి వెంకటేష్లతో పాటుగా పాదయాత్ర బృందం సభ్యులు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, మొరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజ్, బొప్పిడి యాదగిరి, కాసుల నరేష్, మొరుగాడి మహేష్, మొరుగాడి అజయ్, చెక్క పరశురాములు, వడ్డేమాన్ విప్లవ కుమార్, యాసారపు ప్రసాద్, మొరిగాడి స్వరూప, అయిలీ చంద్రకళ, మొరగాడి మంజుల, ఐదు అంజమ్మ, మొరిగాడి అనితలు మరియు దీనికి సంబంధించిన రూట్ మేనేజర్ గా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మొరిగాడి చంద్రశేఖర్ ఉన్నారు. ఈ పాదయాత్రకు సంఘీభావంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు, ఘనగాని, ఎస్ఎఫ్ఐ మాజీ మండల కార్యదర్శి చెన్న రాజేష్, మల్లేశం ,కటకం సుదర్శన్ ,బర్ల సిద్దులు, నాగరాజు ,మాధవి, నవీన్, సుధగాని సత్యరాజయ్య, పిక్క గణేష్ ,బండ శ్రీనివాస్, మిట్ట శంకరయ్య, ఘనగాని రాజు రాచర్ల సిద్దులు, సూదగాని నరేందర్, గనగాని భాగ్యమ్మ, శ్రీలత, మోడీగారి మహాలక్ష్మి, సువర్ణ, ఎలగందుల లక్ష్మి అంగిరేకుల భాగ్య, మైలారం కళ్యాణి ,కందుల విజయ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.శనివారం రోజున మున్సిపల్ కార్యాలయం ముందు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు పాదయాత్ర బృందం సభ్యులు తెలియజేశారు. ఇల్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ పెన్షన్లు లేని పేదలు పెద్ద సంఖ్యలో ఈ ధర్నా కార్యక్రమం లో పాల్గొనాలని వారు పట్టణ ప్రజలకు పిలుపు ఇచ్చారు.

# పూలే అంబేద్కర్ జయంతుల పోస్టర్ ఆవిష్కరణ

**జిల్లా కలెక్టర్ ముజామీల్ ఖాన్**



**ఖమ్మం టౌన్, 28మార్చి, తరంగాలు:** పూలే అంబేద్కర్ జయంతుల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ముజామీల్ ఖాన్ ఆవిష్కరించారు.తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పూలే, అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా కలెక్టరేట్లో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ సోషలిస్టు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పలు జిల్లాలలో మహాపురుషుల జయంతులను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నాం కావున కలెక్టర్ ఈ పోస్టర్లను ఆవిష్కరించారని తెలిపారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం మాట్లాడుతూ జిల్లాలో గ్రామ గ్రామాన మహాపురుషుల జయంతులను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ , సోషల్ వెల్ఫేర్ డిడి కాస్తాల సత్యనారాయణ ,లతో కలిసి పోస్టల్ ఆవిష్కరించడం జరిగింది.వీరితో పాటు సంఘ నాయకులు దామళ్ల సత్యం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## డీకే అరుణమ్మ సహకారంతో

# సిసి రోడ్లు ప్రారంభం



**మిడ్జిల్,మార్చి 28, తరంగాలు ప్రతినిధి:** మహబూబ్ నగర్ జిల్లా,జడ్చర్ల నియోజకవర్గం,మిడ్జిల్ మండల కేంద్రంలో బిజేపీ పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డి.కె. అరుణమ్మ సహకారంతో ఎన్ఆర్జిఎస్ కేంద్ర ప్రభుత్వ నిధులతో వేల్గోముల గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి, బిజేపీ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నరేందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చిర్ర శేఖర్ రెడ్డి,ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు అంజి,బూత్ అధ్యక్షులు అయోధ్య, రిపోర్ట్ మహేష్, సత్యం, రాహుల్ నాయక్,భీమయ్య, బాలరాజు గౌడ్,కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫ, దుస్తుల పంపిణీ





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 28 తరంగాలు:** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 21వ వార్డులో మహ్మద్ ఖజా బాబు ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా లక్ష రూపాయల తోఫ, చీరలు రెండు వందల మంది పేద ముస్లిం మహిళలకు పంపిణీ చేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ముస్లిం ఇంట్లో పండగ ఘనంగా నిర్వహించుకోవాలని పంపిణీ చేశాము. ఈ తోఫ ప్రతి ఒక్క పేద మహిళలకు ఇవ్వడంతో అల్లా మాకు ఎంతో సంతోషాన్ని ఆనందాన్ని ఇచ్చాడని , తోఫ పొందిన ప్రతి పేద మహిళలు దీవెనలతో ప్రతి సంవత్సరం ఇలా పంపిణీ చేయడం ద్వారా మాకు ఎంతో ఆనందాన్నిస్తుందని అలాగే ఖాజా బాబు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరిని తన వంతు సాయంగా పేదలకు సహాయం చేశానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఖలీల్, వాజిద్, యూసుఫ్, సాదిక్, రఫీ, షఫీ, ఈనా, ఇమామ్, ఖలీం,షబ్బీర్, జావీద్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ లో ఘనంగా పోచమ్మ తల్లికి మొక్కులు

**గ్రామస్తుల భారీ ఊరేగింపు**

**అమ్మ వారికి చీరే సారేలను సమర్పించిన మహిళలు**





**గణపురం మార్చి28 (తరంగాలు):** మండలంలోని గాంధీనగర్ గ్రామం లో శుక్రవారం ఘనంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు సాంప్రదాయబద్ధంగా డప్పు చప్పుళ్లతో బోనం, దీపాధూప, నైవేద్యలతో, చీర సారేలను భక్తి శ్రద్దలతో అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధం మమతా సుధాకర్, భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ యాదవల కుల పెద్దమనిషి పెంట చిరంజీవి, యాదవ సంఘం ఉపాధ్యక్షులు బీనవేన రాజు, యాదవ కుల సారె గొల్ల అప్పాల శ్రీనివాస్, యాదవ కుల మండల ఉపాధ్యక్షులు మాదం పవన్, గ్రామ పెద్దలు చంద్రగిరి శ్రీనివాస్, శ్రీ పెల్లి రవీందర్, రెపాక వెంకన్న, ఇంజాపెల్లి ప్రవీణ్, శ్యామల తిరుపతి రెడ్డి ,మామిడి రమేష్, జంగా రాములు, బినవేనా రామకృష్ణ, మాదం దినేష్, జంగా రవి, భరత్, పెంట రాజు, శరత్, బొచ్చు ప్రమోద్, తిరుపతి, పైడిపెల్లి సుమన్,పెంట సదయ్య,లు పాల్గొన్నారు.

# ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి

**పీఎం శ్రీ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు**




**నడికూడ మార్చి 28 తరంగాలు**
ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులలోని సృజనాత్మక తను వెలికి తీసేందుకు పీఎం శ్రీ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నడికూడ మండల విద్యాశాఖ అధికారి కె.హనుమంతరావు తెలిపారు. శుక్రవారం నడికూడ మండలం వరికోలు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శరత్ గౌడ్ ఆధ్వర్యంలో స్కూల్ డే పాఠశాల వార్షికోత్సవం జరిగింది. ముందుగా హెచ్ ఏం శరత్ గౌడ్ పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పాఠశాలల నిర్మాణాత్మక అభివృద్ధితో పాటు బోధన పరమైన పరిజ్ఞానం పెంపొందించేందుకు ప్రభుత్వం పీఎం శ్రీ పథకం ద్వారా ప్రత్యేక నిధులను మంజూరు చేస్తుందన్నారు. విద్యార్థులకు బోధనలో భాగంగా క్షేత్ర సందర్శనలు, ప్రత్యేక్ష అనుభవక పూర్వకమైన భాగస్వామ్యం ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయి లో మౌలిక వసతుల కల్పన తోపాటు విద్యార్థులకు ఆట పాటలు, నృత్యాలు, క్రీడలలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాలలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తే రూపాయి ఖర్చు లేకుండా ఉత్తమ భోధన చేసేందుకు తమ ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి .పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు శరత్ గౌడ్ ను అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వరికోలు ఉన్నత పాఠశాల పీజీ హెచ్ ఎం జి.విజయ లక్ష్మి, పి ఆర్ టి యు టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ మెన్ పోచంపల్లి కవిత, వివిధ పాఠశాలల ప్రానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 28 తరంగాలు:**
శుక్రవారం రోజున అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, గూడూరు మండలంలోని దామరవంచ గ్రామం లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాయ్స్ వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా వసతి గృహంలోని పరిసరాలను పరిశీలించారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా డైట్ మెనూ పాటించాలని, షెడ్యూల్ ప్రకారం పిల్లలకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, రాత్రి సమయాలలో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు,ప్రస్తుత ఎండాకాలం దృశ్య కావాల్సిన సౌకర్యాలు కల్పించాలన్నారు, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అన్నారు,వసతి గృహంలో ఏమైనా మైనర్ రిపేర్ ఉంటే వెంటనే సిద్ధం చేసుకోవాలని సూచించారు,ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట కాలేజీ ప్రిన్సిపల్ హేమంత్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ విస్తరణ అధికారి సంబంధిత సిబ్బంది ఉన్నారు

# 43వ టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 28 తరంగాలు:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం, గందంపెల్లి కేంద్రంలో , నేడు మార్చి 29 (శనివారం) జరగు 43వ టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుక్రవారం రోజున ఎన్టీఆర్ విగ్రహాని నీటితో శుభ్రంగా కడిగిన టిడిపి శ్రేణులు మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కోండపల్లి రామచందర్ రావు,టిడిపి మాజీ పార్లమెంట్ అదికార ప్రతినిధి ప్రెమ్ చంద్ వ్యాస్ ,మాజీ టిడిపి పార్లమెంట్ ప్రదాన కార్యదర్శి జి.రంజిత్, బయ్యారం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోటేశ్వర్ రావు,నాయకులు పాపారావు,శేషగిరి రాజారావ్ లు పాల్గొన్నారు.

# అణిచివేత నుంచే తిరుగుబాటు మొదలవుతోంది






**-పంజాబ్ లో రైతులపై అణిచివేత ఆప్ ప్రభుత్వ పతనానికి దారితీస్తోంది**
**-ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్**

**ఆలేరు ఆర్సీ, మార్చి28(తరంగాలు):**
రాజ్యాంగం పరిధిలో ప్రజాస్వామ్య బద్ధంగా రైతాంగ వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, రైతులకు గత డిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా మోడీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పంజాబ్ లో రైతాంగం చేస్తున్న ఉద్యమంపై పంజాబ్ ఆప్ ప్రభుత్వం, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కలిసి చేస్తున్న రైతాంగ అణిచివేత అప్రజాస్వామికమని ఇది రైతాంగ తిరుగుబాటుకు దారితీస్తుందని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ లు స్పష్టం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చ(ఎస్ కే ఎం)ఇచ్చిన పిలుపు లో భాగంగా ఏ ఐ కే ఎం ఎస్ ఆధ్వర్యంలో మార్చ్ 28 న ఆలేరు రైల్వే గేట్ దగ్గర కేంద్ర మోడి ప్రభుత్వం,పంజాబ్ ఆప్ ప్రభుత్వం దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అడివయ్య,కుమార్ లు మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని ఎరుగని మోడీ, ఆఫ్ ప్రభుత్వం బడా కార్పోరేట్ సంపన్న వర్గాలకు సేవ చేస్తుందని,దేశ వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ సంస్థలకు అప్పగించి, రైతాంగాన్ని నిట్టనిలువునా ముంచడానికి కంకణం కట్టుకున్నదని అన్నారు. పాలకులు ఇదే తరహాలో ప్రభుత్వాలు రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తే రాబోయే కాలంలో ప్రభుత్వాలు రైతాంగ,ప్రజా ఉద్యమాలు,తిరుగుబాట్లు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, పిన్నపురెడ్డి, రాఘవరెడ్డి ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, బర్మ బాబు బుడిగే లక్ష్మయ్య, చిరబోయిన కొమురయ్య, తలారి వెంకటేష్, తమ్ముడి అంజయ్య, కర్రే స్వామి, కొమ్మిడి గోపాల్ రెడ్డి, వంగాల మధుసూదన్ రెడ్డి, ముద్దేపాక చంద్రయ్య, గడ్డం మంకయ్య, పంజాల మురళి, బుగ్గ యాదగిరి, కుండే బీరయ్య,పూసల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం మరిచిన రాష్ట్ర ప్రభుత్వం

**-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు**

**ఆలేరు ఆర్సీ, మార్చి 28(తరంగాలు):**
రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. శుక్రవారం రోజున ఆత్మకూరు (ఎం) మండల సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా ప్రజా సమస్యల పైన పోరుబాట కార్యక్రమం నిర్వహించి స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి ఆర్ఐకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నదని ఎన్నికల ముందు రేషన్ కార్డులు పెన్షన్లు సామూహిక సమస్యలైనా బ్రిడ్జిలు రోడ్లు డ్రైనేజీ




సాగు త్రాగునీరుకు ఉపయోగపడే చిన్న పెద్ద నీటి కాలువలు నిర్మాణం చేసి సమస్యలు పరిష్కారం చేయడం కోసం ప్రభుత్వం పని చేస్తున్నదని చెప్పడం జరిగింది. అధికారంలోకొచ్చి సంవత్సరం పూర్తవుతున్న నేటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదు. పునాది గాని కాలువకు బడ్జెట్ కేటాయించి కాల్వ పనులను పూర్తి చేసి సాగునీరు అందించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన పట్టించుకోవడంలేదని మండలంలో వరి పంట 100 ఎకరాలు ఎండిపోయిన గాని రైతులు ఇబ్బంది పడుతున్న పంట నష్టం చెల్లించడంలో నష్టపోయిన పంటను లెక్క తీయడంలో ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ మండలంలో పెండింగ్ లో ఉన్న స్థానిక సమస్యలతో పాటు సాగు త్రాగునీరుకు ఉపయోగపడే పునాది గాని కాల్వ పనులు పూర్తి చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బందెల భిక్షం, పార్టీ సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, రాచమల్ల సత్తయ్య, మరిపల్లి మల్లయ్య, శ్రీశైలం, తుమ్మలగూడెం గీత, కొండ నరసమ్మ, ఎరుకల చంద్రకళ, మేకల కల్లమ్మ, ఎట్టమ్మ, లక్ష్మీ, భాషని ఐలయ్య, చినకాల భిక్షం, ఏపూరి బుగ్గ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి వల్ల పట్టా భూములు నిషేధిత జాబితాలో కలవు

**-గత టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి నిర్వాకం వల్ల మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ప్రొబిటెడ్ (నిషేధిత ) జాబితాలో పట్టా భూములు**
**-అనేక పట్టా భూమిలు, సర్వే నెంబర్లు ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారుల అయోమయం గందరగోళం..**
**-ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలి.**
**-సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లో లీడర్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి విజ్ఞప్తి...**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 28 తరంగాలు:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన లేఅవుట్ రెగ్యులేషన్ స్కీం 2020 సంవత్సరం. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 13 వేల ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులు వచ్చి ఉన్నాయి. కానీ అనేక సర్వే నెంబర్లలో ఉన్న పట్టా భూమిలు గత టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి నిర్వాకం వల్ల ప్రైవేట్ పట్టా సర్వే నెంబర్లు లోని భూములు వివిధ పేర్లతో నిషేధిత ప్రొహిబిటెడ్ జాబితాలో చూపడంతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు సంబంధిత అధికారులు తిరస్కరిస్తున్నారు. అంతేకాకుండా మొదట మున్సిపాలిటీ సంబంధిత అధికారులు ఫోన్లు చేసి మీ యొక్క ఎల్లారీస్ దరఖాస్తులకు సంబంధించిన డబ్బులు చెల్లించాలని సంబంధిత సమాచారాలు ఇవ్వగా అట్టి డబ్బులు చెల్లించటానికి వెళ్లగా మీ స్థలము ప్రొబిటెడ్ జాబితాలో పడ్డాయని తెలియజేయడంతో ఎల్ఆర్ఎస్




GOVERNMENT OF TELANGANA
LAYOUT REGULARISATION SCHEME - 2020 -
Mahabubabad MUNICIPALITY

| | |
|---|---|
| Application Number | : M/MAHB/005039/2020 |
| Application Date | : 07-OCT-20 |
| Name | : SANGIREDDY SATHYAVATHI |
| Mobile Number | : 9848194362 |
| Bank Reference Number | : pay_Fm6Vi4aCzS8PcH |
| Receipt Date | : 07-10-2020 |
| Paid at | : Online |
| Amount Paid | : 1000 Rs/- |
| Plot Number | : 38 |
| Survey Number | : 522 |
| Area/Extent of the plot in Sq.Yards | : 201.66 |
| District Name | : Mahabubabad |
| Mandal Name | : Mahabubabad |
| Village Name | : Mahabubabad |
| Ward Name | : Ward - 21 |
| Email Id | : YASHWANTHSANGIREDDY@GMAIL.COM |
| Transaction Status | : SUCCESS |

*It is a computerized Receipt. signature not required.

Note:
(i) Please print this receipt for further reference
(ii) The receipt of Layout Regularisation (LR) charges is subject to approval of LR application and final computation of LR charges. This receipt does not give any right for Regularisation.

Print this page



MAHABUBABAD MUNICIPAL CORPORATION / MUNCIPALITY
MAHABUBABAD DISTRICT

Application No: M/MAHB/005039/2020 Date: 20/03/2025

FEES INTIMATION LETTER

Details of payment:

| | |
|---|---|
| Regularization Charges | Rs.13489.04/- |
| 14% Open Space Charges | Rs.6069.97/- |
| Vlt Charges | Rs.0/- |
| Charges for Change of Land Use [ If Applicable ] | Rs.0/- |
| Total Regularization Charges | Rs.19559/- |
| Initial Amount Paid | Rs.1000/- |
| Rebate Amount | Rs./- |
| Balance Amount to be Paid | Rs.13669/- REBATE-4889.75 |

Conditions:
1. NA
2. NA
3. NA

(Note : The above fee intimation is issued based on the information furnished by the applicant in the LRS application form and if there is any discrepancy is there same will be rectified on submission of layout plan and market value certificate of the site as on 26.08.2020 by the applicant)

COMMISSIONER
MAHABUBABAD MUNCIPAL CORPORATION/ MUNCIPALITY

దరఖాస్తుదారులు అవాక్కవుతున్నారు. ఇందులో భాగంగా సంగిరెడ్డి సరస్వతి, అక్కల కనకతార, అంబాల బొందమ్మ మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తన యొక్క ఇంటి స్థలమును ఎల్ఆర్ఎస్ స్కీమ్ ద్వారా క్రమబద్ధీకరించుకుని ప్రయత్నం చేయగా వారి ఇంటి స్థలం ఉన్న సర్వేనెంబర్ 522,14,16. నిషేధిత జాబితాలో ఉందని చూపుతున్నదని చెప్పి తిరస్కరించడం జరిగిందని. ఇది ఒక ఉదాహరణ అని ఇలా అనేకమంది ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ యొక్క అవకాశాన్ని కోల్పోతున్నామని ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి తప్పిదాల వల్ల ఈ యొక్క ఎల్ఆర్ఎస్ స్కీం అవకాశం దూరం కాకుండా అదేవిధంగా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేందుకుగాను తక్షణమే నిషేధిత లో జాబితాలో ఉన్న సర్వే నెంబర్లు సమస్యను తక్షణమే పరిష్కరించాలని మార్చి 31 వరకు ఉన్న గడువు లోపు వీటిని పరిష్కరించాలని లేనియెడల గడువునైన పెంచాలని కోరుతున్నాము.ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ప్రభుత్వాన్ని, ప్రభుత్వ సంబంధిత అధికార యంత్రాంగనకు విజ్ఞప్తి చేశారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# వరంగల్ నగరంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయి






**-బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**
**-వరంగల్ పోలీస్ వ్యవస్థ అట్టర్ ఫ్లాప్**
**-హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి**

**హనుమకొండ ప్రతినిధి,28మార్చి,తరంగాలు:** వరంగల్ లో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆరోపించారు.హనుమకొండ బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో బీజేపీ వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు గంట రవికుమార్,కొలను సంతోష్ రెడ్డి లు మాట్లాడుతూ హన్మకొండలో ఒక ముస్లిం అమ్మాయికి జాబ్ చూపించినందుకు సాయి చరణ్ అనే యువకుడిని వరంగల్ మహా నగరం అంతా తిప్పుకుంటు కర్రలు, బెల్ట్ తో మూకుమ్మడిగా దాడి చేయడం హేయమైన చర్య అని దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఇటీవల చెన్నైలో ఎన్ఐఏ వాళ్లు పట్టుకునే వరకు వరంగల్ నగరంలో బిర్యాని సెంటర్ నడిపే వ్యక్తి ఒక మత సంస్థకు జాతీయ అధ్యక్షుడు వరంగల్ లో ఉన్నాడని తెలియని దుస్థితిలో పోలీసు వ్యవస్థ ఉందన్నారు.దీన్ని చూస్తుంటేనే అర్థం అవుతుంది వరంగల్లో పోలీసు వ్యవస్థ ఎంతా మొద్దు నిద్రలో ఉంది అని అన్నారు.ఎన్ఐఏ వాళ్ళు పట్టుకున్న వ్యక్తిని స్థానిక పోలీసులు వదిలిపెట్టారని చెప్పారు.ఆ వ్యక్తి కూడా మా సంస్థ నిషేధిత జాబితా లేదు కాబట్టి నన్ను వదిలిపెట్టారు అని ప్రకటించాడు.అంతే తప్ప తన కార్యకలాపాలను ఆపుతానని కానీ తన కార్యకలాపాలు ఈ దేశాన్ని ప్రజలకు ఆటంకంగా ఉన్నాయని కానీ చెప్పలేదని గుర్తు చేశారు.ఇటీవల మరో సంఘటన జరిగిందని హిందూ స్కూల్ బాలికలు టార్గెట్ చేస్తూ పెద్ద డ్రగ్స్ సెక్స్ రాకెట్ ముఠా తయారయ్యిందని,అది పూర్తిగా ముస్లిం యువకులు నడిపిస్తున్న సంస్థ,దానిని పోలీసులు కావాలని వక్రీకరించి మరో ఇద్దరు మహిళలను పెట్టి ఆ కేసును నీరుగార్చే ప్రయత్నం చేశారు.అది ముమ్మాటికి వరంగల్ నగరంలోని హిందూ స్కూల్ బాలికలను టార్గెట్ చేస్తూ వారిని డ్రగ్స్ కు సెక్స్ కు బానిసలుగా ఊబిలోకి దించడానికి ఏర్పడ్డ ముస్లిం సంస్థ అని ఆరోపించారు.అలాంటి ముఠాపై మామూలు కేసులు పెట్టి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు పోలీసులని, స్థానిక మంత్రి కొండా సురేఖ అండదండలతోనే వరంగల్ నగరంలో ఒక వర్గం వారు రెచ్చిపోతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ముస్లిం తీవ్రవాద సంస్థలను నడిపే వారికి పూర్తిగా మంత్రి కొండ సురేఖ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం సహకరిస్తున్నారు.కొండా సురేఖ అండ చూసుకొని ఈ ముఠా మరింత రెచ్చిపోతున్నారు వరంగల్లో అని తెలిపారు.ఇంకా గతంలో సాయిబాబా గుడి పూజారి హత్య ముమ్మాటికీ ఈ తీవ్రవాద సంస్థల పనే,అప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం నిందితుడికి వత్తాసు పలికి,ఎలాంటి విచారణ లేకుండా కేసును పక్కదారి పట్టించిందని, బిఆర్ఎస్,కాంగ్రెస్ వల్లే వరంగల్ లో శాంతి భద్రతలు క్షీణించాయన్నారు.ముస్లిం ఓటు బ్యాంక్ రాజకీయం కోసం నగరాన్ని సర్వ నాశనం చేయడానికి పూనుకున్నారని,ఈ ఘటనలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.ఇన్ని ఘటనలు జరిగిన బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల నేతలు కనీసం స్పందించడం లేదని అన్నారు.ఇంత పెద్ద డ్రగ్స్, సెక్స్ రాకెట్ బయటపడ్డ కుడా కనీసం ఖండించక పోవడం వల్ల వాళ్లపై అనుమానం కలుగుతుందన్నారు. పోలీసులు ఎస్.బి,ఇంటలిజెన్స్ విగ్స్ ఏం పని చేస్తున్నాయో అర్థం కావడం లేదన్నారు.బీజేపీ నరేంద్ర మోడీ సారధ్యంలో అభివృద్ధి ఎజెండాతో ముందుకు పోతుందని తెలిపారు.కాంగ్రెస్,టిఆర్ఎస్ పార్టీలు మాత్రం ముస్లిం ఓటు బ్యాంకు కోసం తీవ్రవాద సంస్థల ఎజెండాతో ముందుకు పోతున్నాయని తెలిపారు.బీజేపీ నరేంద్ర మోడీ సారధ్యంలో వరంగల్ నగరాన్ని సర్వతో ముఖాభివృద్ధిగా అభివృద్ధి చేయడానికి పాటుపడుతుందన్నారు.అందుకోసం స్మార్ట్ సిటీ, హృదయ పథకం,అమృత పథకం,వరల్డ్ హెరిటేజ్ సిటీగా యునెస్కో (ప్రాచీన నగరంగా) గుర్తింపు, ఎయిర్ పోర్టు,జాతీయ రహదారులు,రైల్వే పరిశ్రమలు టెక్స్టైల్ పరిశ్రమలు స్థాపించే పనిలో బీజేపీ ఉందన్నారు.దేశాన్ని నగరాన్ని విచ్చిన్నం చేసే పనిలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గురుమూర్తి శివకుమార్,రత్నం సతీష్ షా,పరకాల బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో ఘరానా మోసం





**బట్టబయలైన సెక్యూరిటీ భద్రతా లోపం**

**కేసముద్రం, మార్చి 28, (తరంగాలు)** కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో మిర్చి కొనుగోళ్లలో నాసిరకం మిర్చి అంటగట్టి వ్యాపారిని మోసం చేయాలని ప్రయత్నించిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే శుక్రవారం ఉదయం వచ్చి టెండర్ పాట సమయంలో కార్ల గ్రామానికి చెందిన అనిల్ అనే రైతు 14 బస్తాల మిర్చి వ్యవసాయ మార్కెట్ కు తీసుకు రావడం జరిగింది.మార్కెట్ రికార్డులలో కార్ల గ్రామానికి చెందిన అనిల్ పేరు నమోదు చేయగా టెండర్ పూర్తి అయిన తర్వాత బయట రోడ్ల వెంట కొనుగోలు చేసేటువంటి ఒక వ్యాపారి మార్కెట్లో ఉన్న ఆ రైతు సరుకును వేరే ఒక వాహనంలో తీసుకెళ్లి బయట కొనుగోలు చేసి,వేరే నాసిరకం మిర్చి బస్తాలను మరియొక వాహనంలో తిరిగి అదే రైతు పేరు మీద వేరేచోట బస్తాలను దిగుమతి చేసి అదే రైతు పేరుపై విక్రయించాలని ప్రయత్నించాడు.కాగా టెండర్లు దక్కించుకున్న సాయి శ్రీనివాస ట్రేడింగ్ కంపెనీ గుమస్తా అనుమానంతో సరుకును పరిశీలించగా బస్తాలను మార్చి వేరే నాసిరకం సరుకులు తీసుకొచ్చినట్టుగా గుర్తించిన సదరు గుమస్తా వెంటనే వ్యాపారికి విషయం తెలియజేయడంతో ట్రేడింగ్ కంపెనీ యొక్క వ్యాపారి మార్కెట్ అధికారులకు సమాచారం ఇవ్వగా మార్కెట్ అధికారులతో సరుకులు పరిశీలించి బస్తాలను మార్చినట్టుగా గుర్తించడం జరిగిందని మార్కెట్ అధికారులు వ్యాపారి తెలిపారు.వ్యాపారిని మోసం చేయాలని ప్రయత్నించిన బయట వ్యాపారి పై అధికారులు పూర్తిగా పరిశీలించాల్సి ఉంటుందని ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూస్తామని మార్కెట్ ప్రత్యేక కార్యదర్శి అమరలింగేశ్వరరావు తెలిపారు.ఇంత తతంగం జరుగుతున్న భద్రత లోపంతో ఇటు రైతులు అటు వ్యాపారస్తులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇకనైనా అధికారులు మార్కెట్లో జరిగే ఇలాంటి తతంగాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని రైతులు వాపోతున్నారు.

# డ్రగ్స్ నిర్మూలన బెట్టింగ్ రహిత జిల్లాగా మార్చాలి

**-మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ వినతి పత్రం..**
**-ఎల్ ఎస్ ఓ (లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ బృందం.**
**-లంబాడి స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు.శివ వర్మ నాయక్.**
**-సానుకూలంగా స్పందించి, ప్రత్యేక నజర్ పెట్టమని ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ హామీ.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 28 తరంగాలు:** మహబూబాబాద్ జిల్లాను డ్రగ్స్ గంజాయి, బెట్టింగ్ రహిత జిల్లాగా మార్చాలని లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ఎల్ ఎస్ ఓ) జిల్లా బృందం ఎస్పీ (సూపరిటెండెంట్ ఆఫ్ పోలీస్) సుధీర్ రామ్నాథ్ కేకన్ వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షుడు శివ వర్మ నాయక్ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లాలోని గంజాయి డ్రగ్స్ నిర్మూలన కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని, అదేవిధంగా ఐపీఎల్ క్రికెట్ మొదలైన వేళ చాలామంది యువత బెట్టింగ్లకు పాల్పడుతున్నారని, బెట్టింగ్లో యువత అప్పుల పాలై ఆత్మహత్యకు దారి తీస్తున్నారని, అటువంటి బెట్టింగ్ యాప్లను నిషేధించాలని జిల్లా ఎస్పీ ని లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ఎల్ ఎస్ ఓ) మహబూబాబాద్ జిల్లా కమిటీ కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఓ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ నాయక్, ఎల్ ఎస్ ఓ గార్ల మండల అధ్యక్షులు మాలోత్ రమేష్ నాయక్, సీరోల్ మండల అధ్యక్షులు జవహర్లాల్ నాయక్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు...

# కోటగుళ్ళ లో ఆలయ ధర్మకర్త ఏవి ఎల్ యన్ రావు పూజలు






**గణపురం, మార్చి 28(తరంగాలు):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మి నరసింహారావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**విందులో దయాకర్ రెడ్డి, తహసీల్దార్ కరుణశ్రీ, ఎస్ఐ నాగరాజు**
**500మందికి పైగా ముస్లిం సోదరులు హాజరు**





**పాలేరు ఆర్సీ 28మార్చి (తరంగాలు)** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు...ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ బ్రదర్స్ పంక్షన్ హాల్ లో కూసుమంచి మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు శుక్రవారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. తహసీల్దార్ కరుణశ్రీ, ఎస్ఐ నాగరాజు తో కలిసి హాజరైన ఈ ఇఫ్తార్ దావత్ లో మండలంలోని సుమారు 500మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ.అహ్మద్ అలీ, ఎండీ హాఫీజుద్దిన్, మత పెద్దలు పాల్గొనగా, జొన్నలగడ్డ రవికుమార్, జూకురి గోపాల్ రావు, సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, మాదాసు ఉపేందర్, పెంద్ర అంజయ్య, మంకెన వాసు, రమేష్ రెడ్డి, ఇంటూరి పుల్లయ్య, బారీ వీరభద్రం, వడ్డియా సెట్రామ్ నాయక్, జీవన్ రెడ్డి, చాట్ల పరుశురాం, తదితరులు హాజరైయ్యారు.

# ముత్తిరెడ్డిగూడెంలో సిపిఐ గ్రామ శాఖ మహాసభ



**ఆలేరు ఆర్సీ, మార్చి28(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం రోజున సిపిఐ గ్రామ శాఖ మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహా సభకు ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ జిల్లా సహా కార్యదర్శి బోలగాని సత్యనారాయణ ,మోటకొండూర్ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, తదితరులు హాజరయ్యారు.

# చిన్నారులను పలకరించిన మాజీ ఎమ్మెల్యే.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 28 తరంగాలు:** మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పనిమీద మహబూబాబాద్ సబ్ రిజిస్టర్ ఆఫీసుకు పోయి వస్తుండగా చిన్నారులను పలకరించి వారినీ మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని క్రమశిక్షణతో మెలగాలని నేటి బాలలే రేపటి పౌరులుగా దేశ భవిష్యత్తు మీ చేతులో ఉన్నదాని కొనియాడారు.

# కార్యవర్గ సమావేశానికి బి.ఆర్.టి.యు నేతలు



**నర్సంపేట మార్చి 28 తరంగాలు:** హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో శుక్రవారం జరిగిన బి.ఆర్.టి.యు రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి జిల్లా బి.ఆర్.టి.యు అధ్యక్షుడు గోనె యువరాజు ఆధ్వర్యంలో నాయకులు సమావేశానికి హాజరైనారు. తెలంగాణ భవన్ లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాజీ మంత్రి తెలంగాణ భవన్ ఇన్చార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి లను కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి భవిష్యత్తు కార్యాచరణ పై సమాలోచనలు చేయడం జరిగిందని గోనె యువరాజు తెలిపారు తెలంగాణ భవన్ కు వెళ్లిన వారిలో అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, రమేష్, ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షురాలు లలిత లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా నల్గొండ పట్టణ అభివృద్ధి






## రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ ఆర్సి,మార్చి 28,తరంగాలు:** ప్రణాళిక బద్ధంగా నల్గొండ పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం పట్టణ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, నల్గొండ మున్సిపల్ పరిధిలోకి వచ్చే అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. శుక్రవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్యాలయంలో నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో రానున్న మూడు నెలల్లో తాగునీరు ,విద్యుత్తు, తదితర సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాను తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం టౌన్ పట్టణంలో ఎలాంటి తాగినీటి సమస్య లేదని, రానున్న పది పదిహేను రోజుల్లో వరి కోతలు పూర్తయితాయని, అప్పుడు నల్గొండ పట్టణానికి సమీపంలో ఉన్న పానగల్ ఉదయ సముద్రం రిజర్వాయర్ను పూర్తిగా నింపుతామని, దానివల్ల పట్టణంలో ఎలాంటి తాగునీటి సమస్య రాదని చెప్పారు. పట్టణంలో విద్యుత్ సమస్య లేకుండా 5 ఎంవిఏ ట్రాన్స్ఫార్మర్ తో పాటు, కోటి రూపాయలతో 8 ఎం వి ఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 600 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీ వంటివి చేపట్టడం జరిగిందన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించేందుకు రానున్న 15 రోజుల్లో ఇంటింటికి కొత్తగా రెండు బుట్టలను ఇచ్చేందుకు టెండర్లు పిలువనున్నామని, ప్రజలు వారి బాధ్యతగా భావించి మున్సిపల్ వాహనాలు వచ్చినప్పుడు తడి, పొడి చెత్తలను వేరువేరుగా చేసి ఇవ్వాలని అన్నారు. డంపింగ్ యార్డ్, ఎస్టిపీలను నూతన సాంకేతిక టెక్నాలజీతో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులందరూ మూడు నెలలు మున్సిపల్ వార్డులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేయాలని ,ప్రత్యేకించి వార్డు అధికారులు సమస్యలను తెలుసుకుని జిల్లా యంత్రాంగం దృష్టికి ,తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు పారిశుథ్యం విషయంలో సహకరించడంతోపాటు, పన్నులు సకాలంలో చెల్లించాలన్నారు. ఎస్ డి ఎఫ్ ద్వారా 125 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందని, వచ్చే సంవత్సరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. టిఎఫ్ఐ డిసి కింద 12 కోట్లు ఐటీవలే మంజూరు చేయించడం జరిగిందని, జూన్ మొదటి వారంలోగా పట్టణంలోని అన్ని రహదారులపై డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ను పూర్తి చేస్తామని చెప్పారు. లతీఫ్ సాహెబ్ గుట్ట, బ్రహ్మంగారి గుట్టకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 120 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్డు నిర్మించనున్నామని,ఈ రెండు గుట్టలను కలిపేలా రోప్ వే మంజూరు చేస్తామని, వీటిని టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే నల్గొండ పట్టణ సమీపంలో బక్కతాయికుంట లిఫ్ట్ ఇరిగేషన్ ఈ పనులకు మూడవ తేదీ శంకుస్థాపన చేయనున్నామని,ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు వల్ల నల్గొండ పట్టణంలో గ్రౌండ్ వాటర్ పెరుగుతుందని మంత్రి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన టెండర్లు కూడా పూర్తయినట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు మంత్రి జిల్లా అధికారులతో పై అంశాలపై సమీక్షిస్తూ పట్టణంలో చేపట్టిన తాగునీటి ట్యాంకులతో పాటు, చండూరు, హాలియా పట్టణాలలో చేపట్టిన తాగునీటి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు .మే మొదటి వారంలో తాగునీటికి ఇంకా డిమాండ్ ఉండే ఆస్కారం ఉన్నందున ఎక్కడ తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, తాగునీటి పనులు అన్నింటిని ప్రత్యేకించి వాటర్ ట్యాంక్ పనులను అదనపు సిబ్బంది నియమించి పూర్తిచేయాలని అన్నారు. పానగల్ రిజర్వాయర్ను పూర్తిగా నీటితో నింపాలని, ఏకేబిఆర్ నుండి రెండు మోటార్లు నడిపిస్తూ పానుగల్ కూడా వచ్చేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నల్గొండ పట్టణంలోని తాగునీటి పరిస్థితిని ఆయన మాజీ కౌన్సిలర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా సమస్య వస్తే మొత్తం వార్డులను పర్యవేక్షించి చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రాబోయే వేసవి చాలా ముఖ్యమైందని ప్రతి పౌరుడికి నీళ్లు ఇచ్చే బాధ్యత ప్రభుత్వాన్నిదని తెలిపారు .ప్రాపర్టీ టాక్స్, రెవెన్యూ కలెక్షన్లపై మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్యాక్స్ వి చెల్లించాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త లను వేరు వేరుగా మున్సిపల్ వాహనాలకు ఇచ్చి పారిశుధ్యం విషయంలో సహకరించాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్, రెవెన్యూ కలెక్షన్ పై సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, ట్రాన్స్కో ఎస్ ఈ వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య





**ఆలేరు ఆర్సీ, మార్చి28(తరంగాలు):** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం శుక్రవారం రోజు సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిపల్లి మసీదులో రంజాన్ పండుగ ఇఫ్తార్ విందులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని,



మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. గతంలో ఒకే చోట ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇచ్చేదని ఈ సంవత్సరం మన ప్రభుత్వం వచ్చాక పలు చోట్ల ఈ కార్యక్రమాన్ని నిర్వహించమని తెలిపారు. ఈ నెలవంక చూసినప్పటి నుండి ప్రారంభమయ్యే ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపట్టి, అల్లా కృపకు పాత్రులవుతారన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపట్టడం గొప్ప విషయమన్నారు. రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లిం లందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య .ఈ కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ గార్డెన్లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీ ఎమ్మెల్యే కలెక్టర్



**ఆలేరు ఆర్సీ, మార్చి28(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని వై యస్ ఆర్ గార్డెన్స్ లో రంజాన్ వేడుకల్లో భాగంగా శుక్రవారం రోజున ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గోన్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల్ కిరణ్ కుమార్ రెడ్డి మరియు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , కలెక్టర్ హనుమంత రావు , ఆర్డీవో క్రిష్ణా రెడ్డి , ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# వరంగల్లో ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ఆగడాలు..

వరంగల్ క్రైమ్,మార్చి 28,(తరంగాలు)

-"ఐ.ఐ.ఎఫ్.ఎల్ ఫైనాన్స్" వేధింపులకు మరో యువకుడు బలి..

-కాశీబుగ్గ శాంతినగర్ లో విషాద ఛాయలు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.

-దళిత సామాజిక వర్గానికి చెందిన పర్లపల్లి శ్రీనివాస్ (37) అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య.

-పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఫైనాన్స్ సంస్థలు. ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ఆగడాలు వర్ణనాతీతం!

-అధిక వడ్డీలకు అప్పులు ఇవ్వడం, రాత్రనక పగలనక ఫైనాన్స్ తీసుకున్న వారి ఇంటి మీదకి వెళ్లి దౌర్జన్యాలకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు.

-ప్రైవేట్ ఫైనాన్స్ పేరుతో రౌడీలను, గుండాలనూ కలెక్షన్ ఏజెంట్లుగా పెట్టుకొని, బాధితుల ఇండ్ల మీదకి వదులుతున్న కొన్ని సంస్థలు.

-టార్గెట్ ల పేరుతో దౌర్జన్యం చేస్తున్న కలెక్షన్ సిబ్బంది. లీగల్ గా వసూలు చేయలేక, ఇల్లీగల్ గా ఇండ్ల మీదకి వెళ్ళి, భౌతిక దాడులు చేయడం ఎంతవరకు సమంజసం?

-ఆర్థిక అవసరాల కోసం, వడ్డీ ఎక్కువైనా ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల దగ్గర, తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు తీసుకుంటున్న ప్రజలు.

-ఇదే ఆసరగా చేసుకొని ప్రజలను పీక్కుతింటున్న ఫైనాన్స్ సంస్థలు.

-జులాయిగా తిరిగే యువకులను, ఒక సామాజిక వర్గంనకు చెందిన యువకులను ఎంచుకొని,



వారిని కలెక్షన్ ఏజెంట్ లు గా పెట్టి, నగరంలోని ప్రజలను ఫైనాన్స్ -కలెక్షన్ పేరిట బెదిరింపులకు గురి చేయడం ఫైనాన్స్ సంస్థల ఆనవాయితీ.కట్టని యెడల లీగల్ గా కోర్టు ద్వారా వసూలు చేసుకోవాలి కానీ, ఇదేంపద్ధతి? అంటూ

-ఫైనాన్స్ సంస్థలపై మండిపడుతున్న ప్రజలు.!ప్రైవేట్ ఫైనాన్స్ ల ఆగడాలు అరికట్టాలి, పేదల ప్రాణాలకు రక్షణ కల్పించాలి..

-వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రైవేట్ ఫైనాన్స్ వారి ఆగడాలను అరికట్టాలని ప్రజాసంఘాల విజ్ఞప్తి.

శ్రీనివాస్ మృతికి కారకులైన ఫైనాన్స్ అధికారులపై హత్య నేరము,ఎస్సీ /ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి అని తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు "సంఘీ ఎలేందర్" డిమాండ్.డబ్బులు కట్టకపోతే న్యాయస్థానం ద్వారా రాబట్టుకోవాలి కానీ,ఇంటి వద్దకు వచ్చి దౌర్జన్యం చేయడం కరెక్ట్ కాదు అని నిపుణుల అభిప్రాయం.వివరాల్లోకి వెళితే కాశీబుగ్గ శాంతి నగర్ కి చెందిన పర్లపల్లి శ్రీనివాస్ (37) అనే వ్యక్తి మేస్త్రి పని చేస్తుండేవారు.తన స్వంత ఇంటిపై,పరకాల లోని ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ సంస్థలో హోమ్ లోన్ తీసుకున్న బాధితుడు,ఆర్థిక పరిస్థితి బాగా లేక వాయిద చెల్లింపులో ఈ మార్చి నెల ఒకటే ఈఎంఐ పెండింగ్ ఉంది.వచ్చే నెల కడతాం అని చెప్పిన వినకుండా కలెక్షన్ వ్యక్తులు మారేపల్లి సందీప్,రాజు లు వచ్చి నానా బూతులు తిడుతూ,కట్టకపోతే ఇల్లును వేలం పాట వేస్తామని మేనేజర్ ద్వారా బెదిరింపులు చేయడం, లోను కట్టని వాడివి నీ బతుకు ఎందుకురా,చస్తే చావు అని ఇష్టం వచ్చినట్లు తిట్టగా బాధితుడు తన ఇంటి మెట్లపై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని చనిపోయాడు.మృతుని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు ఇంతేజార్గంజ్ పోలీసులు. హోమ్ లోన్ అనేది సెక్యూరిటీ లోన్ అయినా కాని, కలెక్షన్ వ్యక్తులు ఇష్టం వచ్చినట్లు దౌర్జన్యం చేయడం సమంజసం కాదని వారి మీద చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని,అలాగే నూతన పోలీసు కమిషనర్ చొరవ తీసుకొని ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ఆగడాలు అరికట్టాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

# మహబూబాబాద్ పట్టణంలో బహిరంగ వేలం

మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చ్.28 తరంగాలు:
సి.డి.పి.ఓ, ఐ.సి.డి.యస్ ప్రాజెక్టు మహబూబాబాద్ నందు 1998 సం.నకు చెందిన ప్రభుత్వ వాహనం నెం. AP36E 6254 (జీపు) మార్కెట్ వాల్యూ ప్రకారం Rs. 29,000/- లకు ఆర్ టి ఓ మహబూబాబాద్ వారితో ధర నిర్ధారించనైనదని ఆసక్తి కలవారు తేదీ.02.04.2025 నాడు ఉదయం గం. 11.30 లకు వేలంలో పాల్గొనుటకు సి.డి.పి.ఓ.ఐ.సి.డి.యస్ ప్రాజెక్టు మహబూబాబాద్ కార్యాలయములో సంప్రదించగలరని, సిడిపిఓ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 9642174243, 9494249940, 9618699815. ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరని అన్నారు.

## 72వ ప్రపంచ సుందరి పోటీలను వ్యతిరేకిద్దాం అందాల పోటీలు మహిళా సాధికారతకు సంకేతమా

పగడిపాల తిరుపతమ్మబి ప్రగతి శీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు)..




తొర్రూరు మార్చి 28 తరంగాలు



స్థానిక డివిజన్ కేంద్రము లో ఎవో బాలకిషన్ కి మెమొరాండం ఇచ్చిన అనంతరం ఉద్గుల కనకమ్మ డివిజన్ సహాయ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పగిడిపాల తిరుపతక్క (పిఓడబ్ల్యు)లు జిల్లా అధ్యక్షులు & రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ మే5-31 జరుగుతున్న 72 వ ప్రపంచ సుందరి పోటీలు (మిస్ వరల్డ్) హైదరాబాద్ లో జరగడం ద్వారా ఉద్యోగాలు వస్తాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు... ప్రజలకు తినడానికి తిండి తాగడానికి నీళ్లు, మౌలిక సదుపాయాలు కల్పించడం లో విఫలమైన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తానే అంటే తందనా అనడం ఇంకా గమ్మత్తుగా ఉంది అని దుయ్యబట్టారు... ప్రజలకు పింఛన్లు ఇందిరమ్మ ఇళ్లు, సిసి రోడ్లు సైడ్ కాల్వలు నిర్మించాలని ఏడాది కి లక్ష ఉద్యోగాలు హుష్ కాకి, ఉద్యోగ కాలెండర్ ప్రకటించలేదేం?? మరిచి మద్యం, మాదకద్రవ్యాలు నియంత్రణ, మహిళా భద్రత మహిళా హింస లపై చర్యలు తీసుకోవాలని స్పృహ లేని ప్రభుత్వం...ఇది వదిలిపెట్టి మాట్లాడేది నరేంద్ర మోడీ భారతమాత ముచ్చట్లు చేసేవి స్త్రీ ని అగండి సరుకుగా కొలతలు నగ్నంగా ప్రదర్శనలు చేయించడం ప్రజాస్వామ్య వ్యవస్థ అవమానించడమే అన్నారు 4 కోట్ల ప్రజల ముక్తా కంఠంతో ప్రపంచ సుందరి పోటీలు ఏక కంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు... .ఈకార్యక్రమంలోఉద్గుల ఐలమ్మ ,సుశీల దుబ్బాక,భూపతి లక్ష్మి గోడిశాల కమలమ్మ,చంద్రకల చెల్లుమల్ల పాల్గొన్నారు..

# దయాకర్ రెడ్డిని కలిసిన కూసుమంచి జర్నలిస్ట్ బృందం...

**ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి అభినందనలు తెలిపిన దయాకర్ రెడ్డి.**

పాలేరు ఆర్సీ, 28మార్చి (తరంగాలు)
రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణం సమాచార పౌరసంబందాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ని కూసుమంచి మండల జర్నలిస్ట్ కమిటీ బృందం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కమిటీ అధ్యక్షులు పెంద్ర అంజయ్య ఆధ్వర్యంలో జర్నలిస్ట్ బృందం మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల గురించి చర్చించారు. అలాగే నకిలీ విలేకర్ల పై చర్యలు తీసుకునే విషయంపై "వర్కింగ్ జర్నలిస్ట్" పేరుతో లోగోను అవిషతకరించడం జరిగిందని దయాకర్ రెడ్డి కి తెలియజేశారు. ఫీల్డ్ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి మోటార్ సైకిల్ కి "వర్కింగ్ జర్నలిస్ట్" స్టిక్కర్ ను అతికించడం జరుగుతుందని వివరించారు. తద్వారా ప్రెస్ స్టిక్కర్ తో తిరుగుతున్న వాహనాలను తనిఖీ చేస్తే



నకిలి విలేకర్లను గుర్తించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని దయాకర్ రెడ్డి కి వివరించారు. దీంతో స్పందించిన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కొత్త కమిటీ తీసుకున్న నిర్ణయం చాలా బాగుందని కొనియాడారు. ఈ పాలసీని అన్ని మండలాల్లో అమలు చేస్తే బాగుంటుందన్నారు. కూసుమంచి లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకున్నామని దాని ప్రారంభోత్సవానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ముఖ్య అతిధిగా రావాలని కోరగా... వెంటనే తుంబూరు దయాకర్ రెడ్డి స్పందిస్తూ.... నూతన కమిటీ కి అభినందనలు తెలిపి, త్వరలో ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి సంబంధించిన వివరాలను తెలుపుతానని, ప్రారంబోత్సవ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరవుతారని తెలిపారు. అలాగే మీరు మంచి కథనాలను ప్రజలకు అందించాలని కోరారు. అనంతరం దయాకర్ రెడ్డి జర్నలిస్టులంతా కలిసి శాలువాతో సన్మానం చేశారు.ఈ సమావేశం లో పాల్గొన్న జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య, సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకయ్య, కార్యదర్శులు గౌరవ అధ్యక్షుడు సారబుడ్ల గోవిందా రెడ్డి, గౌరవ సలహాదారులు పందిరి వెంకట్ రెడ్డి, వేముల జనార్ధన్ రావు, కోశాధికారి గరిణి నాగేశ్వరరావు, కార్యదర్శి జల్లెపల్లి వెంకటేశ్వర్లు, మేడవరపు రామబ్రహ్మం, సహాయ కార్యదర్శి ఇరుగు శ్రీనివాస్, కొలికపొంగు సతీష్, ప్రచార కార్యదర్శి కొండా శ్రీనివాస్ రావు, పోశం నాగార్జున, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము వెంకటేష్, భూక్యా రాజేష్,సభ్యులు మాతంగి బార్గవ్, రాయబారపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# 513 కేజీల గంజాయి దహనం

**దీని విలువ రూ. కోటికిపైనే..**

**మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**



మహబూబాబాద్ మార్చి 28 తరంగాలు



జిల్లావ్యాప్తంగా సీజ్ చేయబడిన కోటి ఇరవై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల రూపాయలు (1,28,29,400/-) విలువైన 513 కేజీ 176 గ్రాముల గంజాయిని మహ బూబాబాద్ జిల్లా పోలీసులు ధ్వంసం చేశారు. వరంగల్ ఉర్సుగుట్ట వద్ద మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాధకద్రవ్యాల నిరోధక శాఖ ఆదేశాల మేరకు డ్రగ్ డిస్పోసల్ కమిటీ సభ్యుల సమక్షంలోగంజాయి దహనం జరిగింది. కార్యక్రమంలో డీఎస్పీ గంధ్రతి మోహన్, మహబూబాబాద్ టౌన్ డీఎస్పీ తిరుపతి రావు, డీసీఆర్బీ ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ, గూడూరు సీఐ సూర్యప్రకాష్, మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్, మరిపెడ సీఐ రాజకుమార్ అధికారులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు కొంతకాలంగా చేపట్టిన విస్తృత తనిఖీల్లో పట్టుపడి 9 కేసులలో స్వాధీనం చేసుకున్న గంజాయిని జిల్లా మాదకద్రవ్యాల నిరోధక చట్టం నిబంధనల ప్రకారం ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. యువతను డ్రగ్స్ మాయలోకి దూరనీయకుండా అవగా హన కార్యక్రమాలు, కఠినమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం గురించి సమాచారం అందిస్తే ఆ వ్యక్తుల వివరాలు
గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# జిల్లా స్థాయిలో నషా ముక్త్ భారత్(మిషన్ పరివర్తన) కార్యక్రమం



**-హాజరైన సంబంధిత శాఖల అధికారులు**

**-విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలి**

**-గ్రామీణ ప్రాంతాలలో అవగాహన పెంచాలి**



ఆలేరు ఆర్సీ, మార్చి28(తరంగాలు):
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్(మిషన్ పరివర్తన) జిల్లా స్థాయి కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు చేతుల మీదుగా పోస్టర్ అవిష్కరించారు. ఈ నషా ముక్త్ భారత్ జిల్లా స్థాయి కమిటీలో ఉన్నటువంటి మెంబర్లయిన పోలీసు,జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ, ఎక్సైజ్, విద్యా శాఖ, విద్య , వైద్య, సార్ఫ్ న్యూ హెూప్ ఎన్ జీవో లు మత్తు పదార్థాలకు అలవాటు పడినటువంటి యువత పిల్లలు దాని బారి నుండి రక్షించి వారికి మెడికల్ మరియు రిహాబిలిటీషన్ ద్వారా మెరుగైన సేవలు అందించాలని కమిటీ సభ్యులను కోరారు. అదే విధంగా జిల్లాలోనీ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఏసీపీ లక్ష్మి నారాయణ, సంక్షేమ అధికారి నరసింహా రావు, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, జిల్లా వైద్యఅధికారి మనోహర్, జెడ్పీ సిఈఓ శోభా రాణి, జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, సిడిపివో జ్యోష్ణ, జిల్లా లీగల్ సెల్ అథారిటీ డిఫెన్స్ కౌన్సిల్ శంకర్, ప్రకాష్ రెడ్డి, న్యూ హెూప్ ఎన్జీవో కోమలి, సార్ప్ ఎన్జీవో ప్రమీల, సంక్షేమ కార్యాలయ సిబ్బంది, సూపరింటెండెంట్ శశికళ, యశోద, మిషన్ పరివర్తన కోఆర్డినేటర్ శ్రవణ్, మంజుల, సుమ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి కేటాయించాలి

# రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనం దొంతి

**-మంత్రి పదవికి ఎమ్మెల్యే దొంతి అర్హుడు పార్టీకి చేసిన త్యాగాన్ని హైకమాండ్ గుర్తించాలి**

**-చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భూక్య మోహన్ నాయక్**



**చెన్నారావుపేట మార్చి 28 (తరంగాలు)**
తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులను భర్తీచేయాలని చూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్నాయకుడు రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి మంత్రి పదవి కేటాయించాలని చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీమండలఉపాధ్యక్షులు భూక్య మోహన్ నాయాక్ మాట్లా డుతూ. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నోవ్యాయ ప్రయాసాలు ఒడిదుడుకులను అనుభవిస్తూ నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంత్రిపదవిఇవ్వాలని అన్నారు నర్సంపేటనియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచిగాతన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్ గా డిసిసిబి చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసి పిసిసి సభ్యులుగాఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి నిబంధత క్రమశిక్షణ కమిట్మెంట్ కు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం జీవితాన్ని దార పోసిపార్టీకోసంఅహర్నిశలుకష్టపడి రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ వారు చేపట్టిన పాదయాత్రలో చురుకైన పాత్ర పోషించి 2004 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల పొత్తులోభాగంగానర్సంపేట టికెట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంభంపాటి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించితే కలత చెందకుండా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ను ఏకతాటిపై నడిపించి లక్ష్మారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించాడని 2009లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి కొద్దిపాటి తేడాతో ఓటమి చెందినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ వచ్చారని 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దొంతి మాధవరెడ్డి గారికి టికెట్ కేటాయించకుండా మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మరియు నియోజకవర్గ ప్రజల బలమైన కోరికతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైకస్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్రవ్యాప్తంగా దొంతి మాధవరెడ్డి ప్రభంజనం సృష్టించారని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు నీతిమాలిన రాజకీయాలు చేస్తూ పదవుల కోసం జంపుజిలానిలుగా మరిటి ఆర్ఎస్పార్టీలోకి రాయిప్పులకు పాల్పడుతుంటే అప్పటిటిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు . స్వతంత్ర ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారిని టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించినప్పటికీ మంత్రి పదవి ఇస్తామని కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఆఫర్లు చేసిన ఆశపడకుండా కాంగ్రెస్ పార్టీని వీడకుండా మాతృ పార్టీపై ప్రేమతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గారి సమక్షంలో ఢిల్లీలో చేరి తన రాజకీయ నిబద్ధతను చాటుకోవడం జరిగిందని గుర్తు చేశారు 2014 నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తూ అప్పటి అధికార పార్టీ ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన నిఖర్సగా ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన గొప్ప గొప్ప నాయకుడు దొంతి మాధవరెడ్డి 2018 ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్రను ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముందుండి నిర్వహిస్తూ ముందుకు నడపారన్న విషయాన్ని గుర్తు చేశారు 2018 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ కోసం నిలబడే వ్యక్తిగా గుర్తింపు పొందిన నాయకుడని దాదాపు నర్సంపేట నియోజకవర్గం ఏర్పడి 45 ఏళ్ల చరిత్రలో చేతి గుర్తుపై గెలిచిన దాఖలాలు లేకపోగా మొదటిసారి నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై గెలిచి చరిత్ర తిరిగరాశాడన్నారు కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం పార్టీలు ఫిరాయింపులు చేసిన వారికి కొత్తగా వివిధ పార్టీల నుండి పదవుల కోసం పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులను ఇవ్వడం వరంగల్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడిగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారిని గుర్తించి మంత్రి పదవి ఇవ్వకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను నిరాశకు గురి చేయడం సరికాదని వారు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో భర్తీ చేయనున్న మంత్రి పదవుల్లో రాజకీయ నిబద్ధతకు నిదర్శనం సీనియార్టీ సమర్థత అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలను పార్టీని కంటికిరెప్పలా కాపాడుకునే ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారికి మంత్రి పదవిని కట్టబెట్టి కాంగ్రెస్ పార్టీ వీడకుండా టిఆర్ఎస్ పార్టీ ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన నాటి త్యాగాన్ని గుర్తించి మంత్రి పదవి ఇచ్చి గౌరవించి కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వారికి న్యాయం జరుగుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పనిచేసిన ప్రతి నాయకుడికి న్యాయం చేకూరుతుందనే నమ్మకాన్ని కల్పించడంతో పాటు పార్టీని నమ్ముకుని దశాబ్ద కాలంగా పార్టీ కోసం ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి మంత్రి పదవి ఇచ్చి నర్సంపేటకు మంత్రి పదవి వస్తుందని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు న్యాయం చేయాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గార్లకు విజ్ఞప్తి చేయడం జరుగుతుందని అన్నారు..

## నేడు అమీనాబాద్ సహకార సంఘంలో జరిగే 70వ వార్షిక సమావేశాన్ని జయప్రదం చేయండి.


**సీఈవో పులి రమేష్**



**చెన్నారావుపేట మార్చి 28 (తరంగాలు)**
చెన్నారావుపేట మండలం అమీనాబాద్ సహకార సంఘం 70వ వార్షిక మహా సమావేశము నేడు అనగా శనివారం నాడు అధ్యక్షుడు మురారి రవి అధ్యక్షతన సంఘ కార్యాలయంలో నిర్వహించ బడుతుందని ఈ సమావేశనికి భారీ ఎత్తున రైతులు హాజరై విజయవంతం చేయాలని సంఘం సీఈవో పులి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి**



**నర్సింహులపేట మార్చి 28 తరంగాలు**
సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం నందు లోక్యాతండా ప్రధానోపాధ్యాయుడు పెరంబుదూరు శ్రీనివాసస్వామి ఉద్యోగ విరమణ సన్మాన సభకు పిఆర్టియు మండల శాఖ అధ్యక్షుడు ఎర్ర పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని అన్నారు.ఉపాధ్యాయులందరూ మన్ననలు పొందే విధంగా పనిచేయాలని హితవు పలికారు.ఉపాధ్యాయుల సమస్యల కొరకు కృషి చేస్తానని అన్నారు.అంతకుముందు పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో స్వాగతం పలికి మోటార్ సైకిళ్ళపై ర్యాలీ నిర్వహించి తోడ్కొనొచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామ్మోహన్ రావు,పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు సంక బద్రి నారాయణ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,దుబ్బాక శ్రీధర్ రెడ్డి,దంతాలపల్లి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్,బీరవెల్లి మహేందర్ రెడ్డి,కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అనుమండ్ల వెంకట్ రెడ్డి,కొండ్రెడ్డి ఎల్లారెడ్డి,రఘు తదితరులు ఉన్నారు.

# ఆత్మీయత,మత సామరస్యానికి ఇఫ్తార్ విందులు ప్రతీక





**-అన్ని మతాలు చెప్పేది సోదర భావాన్ని పెంపొందించుకోవడమే**

**-వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్**

**వర్ధన్నపేట ప్రతినిధి,28 మార్చి, తరంగాలు:-**
రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం సాయంత్రం వర్ధన్నపేట మండలం వెంకట్రావుపల్లి గ్రామంలోని మస్జీద్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కుల్ల యాకాంతం మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు.అన్ని మతాలు చెప్పేది ఒకటేనని,మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ముస్లిం సోదర,సోదరిమణులందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉపవాస దీక్షలో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెంకట్రావుపల్లె గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎండి వల్లిభాష,మండల నాయకులు గుంటి కుమారస్వామి,చిన్నాల దేవేందర్,గొలుసుల మహేందర్,మిట్టపల్లి రమేష్,మడిత ప్రశాంత్,గొట్టం చిరంజీవి,ముస్లిం మత పెద్దలు,ముస్లిం సోదరులు, స్థానిక కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 28 తరంగాలు:**
మహబూబాబాద్ సబ్ రిజిస్టర్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ దిక్సూచి డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాలకుర్తి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్



రావు, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ చేతుల మీదుగా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ సబ్ రిజిస్టర్ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.